సింగిల్ విండో సొమ్ము గోల్ మాల్ చేసిన

# వ్యక్తికి మళ్లీ ఉద్యోగమా?

**నష్టపోయిన బాధితులకు అందని న్యాయం**

**శాంతిపురం-మేజర్ న్యూస్** శాంతిపురం సింగిల్ విండో(పి ఎ సి ఎస్)లో గతం లో సంచలనం సృష్టించిన నిధుల గోల్ మాల్ వ్యవహారంలో సస్పెండ్ అయిన ఓ ఉద్యోగి నిధులు మాయం వ్యవహారం తేలకుండానే మళ్ళీ విధుల్లోకి చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాడని విశ్వసనీయ సమాచారం. నిధుల గోల్ మాల్ వ్యవహారం పూర్వాపరాలను పరిశీలిస్తే సింగిల్ విండో లో బంగారం తాకట్టు పెట్టి వ్యవసాయ రుణాన్ని పొందిన ఓ రైతు తిరిగి తన నగలను విడిపించుకోవడానికి బ్యాంకుకు వస్తే, నగలను ఇస్తాము రేపు రా, మర్నాడు రా అంటూ రైతును తిప్పుకున్నాడు. అనుమానం వచ్చిన రైతు గట్టిగా నిలదీస్తే బంగారం మాయమైన సంగతి బైటపడింది. విషయం బైటకుపొక్కడంతో మిగిలిన రైతులు బ్యాంకుకు వచ్చి అరా తీయగా, తాకట్టు పెట్టిన నగలు, సేవింగ్ ఖాతాలు, ఫిక్స్ డిపాజిట్లలోని సొమ్ములు, రుణాలు పొందిన రైతులు తిరిగి చెల్లించిన సొమ్ములు కూడా గోల్ మాల్ అయ్యాయని గ్రహించారు. వ్యవహారం పై స్పందించిన సహకార శాఖ అధికారులు తుతు మంత్రంగా విచారణ చేపట్టి బాధ్యుడైన అప్పటి సీ ఈ ఓ కోదండరామయ్య ను సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారు. మళ్లీ బాధితుల ఆందోళనలతో రవీంద్రనాథ్ అనే మరో విచారణ అధికారిని నియమించి పూర్తిగా విచారణ చేసి బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

మిగతా 2 లో

సూర్య
చిత్తూరు | తిరుపతి
శనివారం | 10 ఫిబ్రవరి 2024 | పేజీలు 8



**టీటీడీ కళాశాలల విద్యార్థులు ఎంతో అదృష్టవంతులు**

**క్రమశిక్షణకు మారుపేరుగా నిలవాలి**

**టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి**

**(తిరుపతి, మేజర్ న్యూస్ బ్యూరో)**

శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులతో టీటీడీ నిర్వహిస్తున్న కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులందరూ ఎంతో అదృష్టవంతులని టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచి ఇతర కళాశాలల విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని కోరారు

మిగతా 2 లో

హామీలను ఆటకెక్కించిన ఘనుడు

# చంద్రబాబు



**చంద్రబాబుపై మంత్రి పెద్దిరెడ్డి ధ్వజం**

**బాబు వస్తే పదేళ్ల అభివృద్ధి వెనక్కు**

**పుంగనూరు, మేజర్‌న్యూస్**

రాష్ట్ర ప్రజలను మోసగించడంలో అబద్ధపు హామీలు ఇవ్వడంలో చంద్రబాబు భాండాగారమని అతని మాటలు నమ్మి ఓట్లు వేస్తే రాష్ట్రంలో అభివృద్ధి పదేళ్ల వెనక్కి వెళ్లిపోతుందని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం పుంగనూరులో వైయస్సార్ ఆసరా చెక్కులను మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి రాజన్న విగ్రహానికి నివాళు లర్పించారు. మహిళల ఉద్దేశించి మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎప్పటికప్పుడు అమలు చేశారన్నారు.

మిగతా 3 లో

మార్పులు చేర్పులపై

# రీ సర్వే

**జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్**

చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్: ఫారం 8 ద్వారా వచ్చిన మార్పులు చేర్పులు మరణించిన వాటికీ సం బంధించి బి యల్ ఓ ల ద్వారా మళ్ళీ ఒక్కసారి సర్వే చేయించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం హాల్ నందు

మిగతా 2 లో

**తిరుమలలో కన్నడ సినీ కథానాయకుడు దర్శన్ సందడి**

మిగతా 2 లో



## ఇంటింటా, గ్రామగ్రామాన సమస్యలే... .!!



మిగతా 3 లో

తిరుపతి అభివృద్ధిని రాష్ట్రంలోనే

## శిఖరాగ్రంలో నిలబెట్టగలిగాం



మిగతా 3 లో

## జగనన్న స్ఫూర్తి, ఎమ్మెల్యే చెవిరెడ్డి ఆశీస్సులతో పుస్తకాలు పంపిణీ

**తిరుపతి రూరల్ మేజర్ న్యూస్**

"బాగా చదవాలి.. చదువుకున్న తెలివితో మంచి ఉద్యోగం చేతబట్టి సమాజానికి మంచి చేస్తూ కన్న తల్లి దండ్రులు గర్వ పడేలా ఎదగాలి.. అప్పుడే మనం చదివిన చదువుకు సార్థకత చేకూరుతుంది." అంటూ తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. తిరుపతి రూరల్ మండలం పరిధిలోనో .మల్లవరం, పాతకాల్వ, పైడిపల్లి, సి.గొల్లపల్లి,

## శ్రీకాళహస్తిలో మారుతున్న రాజకీయ సమీకరణాలు



**7 వ జాబితాలో తెరపైకి కొత్త పేరు ప్రముఖంగా వినిపిస్తున్న గిరిధర్ రెడ్డి**

(తిరుపతి/శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ బ్యూరో) శ్రీకాళహస్తిలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్నాయి..

మిగతా 2లో

పాఠశాల పిల్లలకు చదువుతో

# ఆరోగ్యం కూడా చాలా అవసరం



**జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీ శ**

**(తిరుపతి, మేజర్ న్యూస్ బ్యూరో)**

పిల్లలకు చదువుతో పాటు మంచి ఆరోగ్యం కూడా చాలా అవసరం అని, ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఈరోజు ప్రభుత్వం చేపట్టిన జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమమును జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీ శ తెలిపారు. శుక్రవారం స్థానిక బైరాగిపట్టెడ ఎం.జి.ఎం. హై స్కూల్ నందు జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమం (నేషనల్ డీ వార్మింగ్ డే) లో భాగంగా పాఠశాల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**తిరుమల శ్రీవారి సేవలో హోమ్ శాఖామంత్రి తానేటి వనిత**

మిగతా 2 లో



## జగనన్న కాలనీకి రాజకీయ గ్రహణం వీడేనా!

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:**వరదయ్యపాలెం మేజర్ పంచాయతీ,ఇందిరా నగర్ పంచాయతీ లోని ఇళ్ళు లేని నిరుపేదలు సుమారు 350 మందికి పైగా పేదలందరికి ఇళ్ళు పథకం ద్వారా లబ్ధిదారులుగా ఎంపిక య్యారు.వరదయ్యపాలెం లబ్ధిదారులకు వడ్డిపాలెం సమీపంలో,ఇందిరానగర్ లబ్ధిదారులకు కురింజలం పరిధిలో రోడ్డుకు ఐదుఅడుగుల లోతులో కేటాయించి,హద్దులు ఏర్పాటు చేసి అందజేశారు.

మిగతా 3లో

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

# కాంగ్రెస్ పార్టీ

పిసిసి ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి..

మిగతా 2లో

## టీటీడీ కళాశాలల విద్యార్థులు ఎంతో అదృష్టవంతులు

. తిరుపతి మహతి ఆడిటోరియంలో శుక్రవారం సాయంత్రం స్టూడెంట్స్ సక్సెస్ మీట్ – అఛీవర్ అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. అకడమిక్స్, ఎన్.సి.సి, ఎన్ఎస్ఎస్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్, కల్చరల్, కో కరికులర్, కాంపిటీటివ్ ఎగ్జామ్స్, ప్లేస్మెంట్స్ తదితర అంశాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 215 మంది విద్యార్థిని విద్యార్థులకు ఈ సందర్భంగా 5 గ్రాముల వెండి డాలర్, ప్రశంసాపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈవో ధర్మారెడ్డి మాట్లాడుతూ టీటీడీ ఆధ్వర్యంలోని 27 విద్యాసంస్థల విద్యార్థులందరినీ ఒక వేదికపైకి తీసుకొచ్చి అవార్డులు అందించడం ఎంతో సంతోషకరమన్నారు. అధ్యాపకులు విద్యార్థుల క్రమశిక్షణ విషయంలో రాజీ పడకుండా చక్కగా చూసుకోవాలని, అవసరమైన పక్షంలో వారి తల్లిదండ్రులను పిలిచి కౌన్సెలింగ్ కూడా ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు కూడా అధ్యాపకుల పట్ల గౌరవభావంతో మెలిగి బాగా చదువుకోవాలని కోరారు. కళాశాలల్లో అధ్యాపకుల కొరతను తీర్చేందుకు త్వరలో 120 మంది జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ లెక్చరర్ల నియామకానికి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. టీటీడీ విద్యార్థులు అంకితభావం, ఏకాగ్రతతో బాగా చదువుకుని వారు కోరుకున్న ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఈవో ఆకాంక్షించారు. టీటీడీ జెఈఓ సదా భార్గవి మాట్లాడుతూ విద్య కొనబడకూడదు, అమ్మబడకూడదు అనే మహెూన్నత లక్ష్యంతో టీటీడీ విద్యాసంస్థలను నిర్వహిస్తోందని, ఇక్కడి సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని చక్కగా విద్యనభ్యసించాలని కోరారు. అదేవిధంగా విద్యార్థులకు ఔట్ డోర్ టూర్ ఏర్పాటుచేసి పలు వైజ్ఞానిక విషయాలు తెలుసుకొనే అవకాశం కల్పించాలన్నారు. స్వామివారి అనుగ్రహంతో విద్యాసంస్థలను భవిష్యత్తులోనూ టీటీడీనే నిర్వహించాలని ఈ సందర్భంగా ఈవోను జెఈవో కోరారు.

## సింగిల్ విండో సొమ్ము గోల్ మాల్ చేసిన వ్యక్తికి మళ్లీ ఉద్యోగమా?

సదరు విచారణ అధికారి విచారణ చేపట్టి ఉన్నత అధికారులకు తెలియజేస్తామని వెళ్లిన ఇంతవరకు విచారణ ఫలితంగాని, బాధితులకు న్యాయం గాని జరిగిన దాఖలాలు లేవు. ఇప్పుడు తాజాగా నిధుల గోల్మాల్ కు బాధ్యుడైన సదరు అధికారి ప్రభుత్వ పెద్దల సహకారంతో మళ్లీ విధుల్లోకి చేరేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడని బాధితులు ఆరోపిస్తున్నారు. నష్టపోయిన బాధితులకు న్యాయం జరిగేంత వరకు సదరు అధికారిని విధులలోకి తీసుకుంటే ఆందోళన తప్పదని బాధితులు హెచ్చరిస్తున్నారు. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో పుస్తకాలు పంపిణీ కార్యక్రమం ప్రారంభం కావడంతో పిల్లలు అందరికీ నోటు పుస్తకాలు ఎక్కడికక్కడ పంపిణీ చేశారు. మొదటగా తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సి.మల్లవరం ఎంపీపీ స్కూల్ ఆవరణలో సరస్వతీ పూజ చేసి లాంచనంగా ప్రారంభించారు.

## పాఠశాల పిల్లలకు చదువుతో ఆరోగ్యం కూడా చాలా అవసరం

ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పిల్లలు పెద్ద చదువులు చదువుకొని మంచి స్థాయికి రావాలంటే ఆరోగ్యం కూడా చాలా అవసరము అని అన్నారు. రోగ నిరోధక శక్తితో నులిపురుగుల బారిన పడకుండా శారీరక, మానసిక ఆరోగ్యం పిల్లలకు అవసరం అన్నారు. నులిపురుగులు పిల్లల ఎదుగుదల మీద తీవ్రమైన ప్రభావం చూపుతాయని దీని వల్ల పోషకాహార లోపం ఏర్పడుతుందని అంతేకాకుండా రక్తహీనత, ఆకలి లేకపోవడం, అలసట, కడుపునొప్పి, వికారం విరోచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని అన్నారు. ఇలాంటి పరిస్థితులను పిల్లలకు దూరం చేసి నులిపురుగులను నిర్మూలించి మంచి ఆరోగ్యంగా ఉండేందుకు అల్బెండజోల్ మాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. 1 నుండి 19 సంవత్సరాల పిల్లలు, కిశోర బాలలకు 400 ఎం.జి. మాత్రలు, 1 నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర భోజనం చేసిన తరువాత మింగించాలని తెలిపారు . జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల పిల్లలు 97481, ప్రభుత్వ మరియు ప్రైవేటు ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల విద్యార్థులు 305915 మంది, ప్రభుత్వ మరియు ప్రైవేటు ఇంటర్మీడియట్ విద్యార్థులు 72,722 మంది, బడి బయట పిల్లలు (10–19 సం) 2969 మంది మొత్తం వెరసి 479087 పిల్లలు ఉన్నారని వాళ్ళందరికీ డీవార్మింగ్ మాత్రలు పంపిణీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంను జిల్లాలోని అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య అధికారులు, మండల పరిధిలో మండల విద్యా శాఖాధికారులు, ఆశా, అంగన్వాడీ కార్యకర్తల ద్వారా పర్యవేక్షించి ఈ కార్యక్రమం విజయవంతం చేసి అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని తెలిపారు.

## శ్రీకాళహస్తిలో మారుతున్న రాజకీయ సమీకరణాలు

ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు తెరపైకి కొత్త అభ్యర్థి ని తీసుకురానున్నట్లు సమాచారం...సి ఎం కు అత్యంత సన్నిహితంగా ఉంటున్న ఒక మంత్రి సిట్టింగ్ ఎం ఎల్ ఏ కి కాకుండా గిరిధర్ రెడ్డి పేరును ప్రతిపాదించి నట్లు సమాచారం..ఈ నేపథ్యం లో శ్రీకాళహస్తి నియోజకవర్గం వైయస్సార్ పార్టీ టికెట్టు రేసులో గంగల పూడి, గిరిధర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీస్సులతో ముందుకు పోతున్నట్లు సూర్య ప్రతినిధితో తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం చిందెపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి కావడం విశేషం ఆయన పేరును ఐ ప్యాక్ బృందం కూడా పరిశీలించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి నివేదిక సమర్పించినట్లు తెలిపారు. గంగలపూడి గిరిధర్ రెడ్డికి ఏర్పేడు, శ్రీకాళహస్తి రూరల్ టౌన్, రేణిగుంట, మండలాల్లో బంధువర్గం, స్నేహ సంబంధాలు ఉన్నాయి. ఆయన మంచి స్నేహశీలి, ఉదార స్వభావులు అన్నపేరు ఉంది. మంచి మనసున్న దైవ చింతన కలిగినవ్యక్తి. పేదలు, అనాథలు ఆశ్రమాలు, చాలా మందికి అన్నిరకాలుగా సాయం అందిస్తూ ఉంటారు. కరోనా వైరస్ టైమ్ లో సొంత నిధులుతో ప్రయాణికులకు భోజన ప్యాకెట్లును, నిత్యావసరాలు సామాగ్రిని, ఆర్థిక సహాయాన్ని అందించారు. ఎలాంటి ప్రచార ఆర్భాటాలు లేకుండా సంక్షేమ కార్యక్రమాలు చేశారు, గిరి దర్ రెడ్డికి వివిధ పార్టీలు రాజకీయ నాయకులుతో సత్సంభందాలు కలిగిన వ్యక్తిగా గుర్తింపు ఉంది, వారి స్వగ్రామం చిందెపల్లి గ్రామంలో 1500 సంవత్సరాలు చరిత్ర కలిగి శిథిలావస్థలో ఉన్నటువంటి ప్రసిద్ధ శివాలయంను దాదాపు రెండు కోట్లు రూపాయలు సొంత నిధులు వెచ్చించి పునర్నిర్మించారు. ఈ ఆలయంలో దాక్షాయణి అమ్మవారు ఎక్కడాలేని విధంగా ఒక ప్రత్యేక రూపంలో వెలిసి ఉంటారు. అలాంటి దేవాలయాన్ని వారి సొంత నిధులతోఎంతో గొప్పగా నిర్మించి ఆ ప్రాంత ప్రజలకు అందుబాటులో తెచ్చారు, ప్రతి సంవత్సరం పదివేల మందికి అన్నదాన కార్యక్రమాలు, చండి హెూమం, దసరా , శివరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు, గిరిధర్ రెడ్డి ఏపీ ట్రాన్స్ కో అసోసియేషన్ ప్రెసిడెంట్, తెలంగాణ ట్రాన్స్ కో అసోసియేషన్ మెంబెర్ గా ఉన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాంగ్రెస్ పార్టీ: పిసిసి ఉపాధ్యక్షుడు



రామచంద్రపురం, మేజర్ న్యూస్ ...బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాంగ్రెస్ పార్టీని పిసిసి ఉపాధ్యక్షుడు చింతకుంట వేణుగోపాల్ రెడ్డి శుక్రవారం మండలంలోనిరాయలచెరువు కట్ట సమీపంలో ఉన్న ఓ ప్రయివేట్ కళ్యాణ మండపం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రమాణ స్వీకారం మహెూత్సవం, కార్యకర్తలు సమావేశం జరిగింది ఈసందర్భంగా చిట్టత్తూ గ్రామానికి చెందిన తూకివాకం ఓం ప్రకాష్ రెడ్డి మండల అధ్యక్షుడు గా ప్రమాణ స్వీకారం చేశారు అదే గ్రామానికి చెందిన బాలచంద్ర కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి నాయకులు వారధి గా నిలవాలన్నారు ప్రజలు ఓటు హక్కుతో ప్రభుత్వాలను మార్చే శక్తి ఉందన్నారు నియోజకవర్గంలో ఏ మండలంలోనైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకపోతే అధికారులను ఎక్కడికక్కడే నిలదీస్తామని హెచ్చరించారు కాంగ్రెస్ పార్టీ ప్రజలకోసం పనిమనిషి లా పనిచేస్తున్నారు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని చంద్రగిరి నియోజకవర్గ డాక్టర్ ఇంచార్జి కె వి ఎస్ వాసు మాట్లాడుతూ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొణిదెల రాజేంద్ర, కిరణ్ కుమార్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, సురేష్, ఉషా రెడ్డి, కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు

## తిరుమల శ్రీవారి సేవలో హెూమ్ శాఖామంత్రి తానేటి వనిత

**తిరుమల, మేజర్‌న్యూస్**:ఏపీ హెూమ్ శాఖామంత్రి తానేటి వనిత తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. గురువారం సాయత్రం తిరుమలకు చేరుకున్న ఏపీ హెూమ్ శాఖామంత్రి రాత్రి బస చేశారు. శు క్రవారం ఉదయం విఐపి విరామ సమయ ంలో శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనా యకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించిగా ఆలయ అధికా రులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయ మహా ద్వారం వద్దకు చేరుకున్న హెూమ్ శాఖామంత్రి తానేటి వనితకు ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయం వెలుపల హెూమ్ శాఖామంత్రి తానేటి వనిత మాట్లాడుతూ కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మరి కొన్ని రోజుల్లో ఎన్నికలు రానున్న నేపథ్యంలో మరలా రాష్ట్రానికి సీఎంగా జగన్ మోహన్ రెడ్డినే కావాలని కో రుకునట్లు తెలిపారు. సీఎం జగన్ అంది ంచిన సుపరిపాలన., సంక్షేమ ఫలాలు అం దుకున్న ప్రజలు ఎన్నికల్లో సీఎంగా మరలా జగన్ నే చేయాలని కోరుకుంటారన్నారు.

## నూతన తాహిశీల్దార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సర్పంచ్ రజినీకాంత్



**గుడిపాల, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల భాగంగా బదిలీపై గుడిపాల మండలం నూతన తాసిల్దార్ విధులు చేపట్టిన విజయలక్ష్మికి వసంతాపురం సర్పంచ్ రజనీకాంత్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. రెవెన్యూ సమస్యలపై చర్చించడం జరిగింది. సర్పంచ్ రజనీకాంత్ పుష్పగుచుమిచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. సర్పంచ్ రజనీకాంత్ ,తో పాటు వైసీపీ మండల యూత్ ప్రెసిడెంట్ శింబు ,కొత్తపల్లి సాయి మొదలైన కార్యకర్తలు నూతన తాసిల్దార్ కలవడం జరిగింది.

## మార్పులు చేర్పులపై రీ సర్వే

డి ఆర్ ఓ యన్.రాజశేఖర్ తో కలసి ఓటర్ జాబితా, ఫారం 6,7 8 ద్వారా వచ్చిన వాటి పై పోలింగ్ కేంద్రాల కు సంబంధించి గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు ఆర్డీఓ లు,తహశీల్దార్లు కొత్త వారు రావడం జరిగిందని తెలిపారు. ఫారం 8 ద్వారా వచ్చిన మార్పులు చేర్పుల తోపాటుగా మరణించిన వాటికీ సంబంధించి బి యల్ ఓ ల ద్వారా మళ్ళీ ఒక్కసారి ఇంటింటికీ వెళ్లి సర్వే చేయించడం జరుగుతుందని తెలిపారు. డబుల్ ఎంట్రీ ఓటర్లు లేరని బిఎల్ఓలు లెటర్లు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 93 శాతం ఓటర్ కార్డుకు ఆధార్ లింక్ చేయడం జరిగిందన్నారు. నామినేషన్లు వేసే వరకు ఫాం 6 ద్వారా కొత్త ఓటర్ గా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. 18 నుండి 22 సంవత్సరాల యువత కొత్తగా ఫారం 6 ద్వారా ఓటర్ గా నమోదుకు సంబంధించి ఆధార్ కార్డు తో పాటు స్కూల్ సర్టిఫికేట్ ను తప్పని సరిగా అందజేయాలన్నారు. పోలింగ్ బూత్ నుండి వేరే పోలింగ్ బూత్ కు నియోజకవర్గము నుండి వేరే నియోజకవర్గానికి మార్పులు చేసుకున్న వాటికి సంబంధించి రిపోర్టును బి యల్ ఓ లు ఈ ఆర్ ఓ ల కు రిపోర్టును పంపించాలన్నారు. నేటి నుండి జిల్లా కలెక్టరేట్ నందు డిప్యూటీ కలెక్టర్ అధ్యక్షతన ఒక్క టీం పని చేస్తుందని ఈ టీం అనుమానం ఉన్న 6, 7, 8 ఫారంలకు సంబంధించి వచ్చిన వాటిని పరిశీలించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, ఇంకా ఎక్కడైనా పోలింగ్ కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉంటే రాజకీయ పార్టీల నాయకులు వాటికి సంబంధించి వివరాలను డి ఈ ఓ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని వారికి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ త్యాగరాజులు, జూనియర్ సహాయకులు త్యాగరాజులు, కాంగ్రెస్ పార్టీ నుండి డి సి సి అధ్యక్షుడు భాస్కర్,పరదేసి, బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, సిపిఎం జిల్లా సెక్రెటరీ వి.గంగరాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సెక్రెటరీ వి.సురేంద్ర కుమార్, వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎన్. ఉదయ్ కుమార్,బహుజన సమాజ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పి.భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న స్ఫూర్తి, ఎమ్మెల్యే చెవిరెడ్డి ఆశీస్సులతో పుస్తకాలు పంపిణీ

రామానుజపల్లి, మల్లంగుంట,చిగురువాడ, కేసీ పేట, దుర్గసముద్రం, కుంట్రపాకం, తణపల్లి పంచాయతీల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు, రైటింగ్ ప్యాడ్స్, బ్రెయిన్ ఎక్సర్ సైజ్ ఫజిల్ షీట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా 395 పాఠశాలల్లో 23,150 మంది విద్యార్థులకు పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యా రంగంలో రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపిన జగనన్న పరిపాలనను స్ఫూర్తిగా తీసుకుని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆశీస్సులతో ఈ బృహత్తర కార్యక్రమంను చేపట్టినట్లు తెలిపారు. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు పరీక్షలు ప్రారంభమవుతున్న తరుణం లో నోటు పుస్తకాలు పంపిణీ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో పిల్లలు, వారి తల్లిదండ్రులు బాధ్యతగా హాజరవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

## తిరుమలలో కన్నడ సినీ కథానాయకుడు దర్శన్‌సందడి

**తిరుమల, మేజర్‌న్యూస్**:కన్నడ సినీ కథానాయకుడు దర్శన్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపి విరామ సమయంలో శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించిగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల కన్నడ సినీ కథానాయకుడు దర్శన్ మీడియాతో మాట్లాడుతూ తాను నటించిన డెవిల్ సినిమా త్వరలోనే విడుదల కానుందని అన్నారు.

## కార్మిక ఉద్యోగి శివయ్య ఆత్మహత్య

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తి పట్టణం మునిసిపల్ ఆఫీసులో సానిటరీ విభాగంలో పనిచేస్తున్న శీనయ్య 45 సం స్వర్ణముఖి నదిలో శవమై తేలారు, స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ కు తరలించారు.

# ఇంటింటా, గ్రామగ్రామాన సమస్యలే...!!

### అభివృద్ధి జరగాలంటే పులివర్తి నాని గెలవాలి..!! అవకాశం ఇస్తే అన్నివేళలా అండగా ఉంటారు...!!... టీడీపీ యువనేత పులివర్తి వినీల్

రామచంద్రపురం,మేజర్ న్యూస్ ...చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటింటా, గ్రామగ్రామాన సమస్యలు తిష్ట వేశాయని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఇన్చార్జి, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన రామచంద్రాపురం మండలం, నెన్నూరు పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన మండల నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి వినీల్ ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. మినీ మేనిఫెస్టో లోని అంశాలపై అవగాహన కల్పించారు. ఈ వైసీపీ అరాచక పాలనలో ఇంటి ఇంటిలో సమస్యలు తిష్ట వేశాయని పులివర్తి వినీల్ అన్నారు. ఎక్కడా పర్యటిస్తున్న సమస్యలు వెల్లువెత్తుతున్నాయని పేర్కొన్నారు. నాలుగున్నర ఏళ్లలో ఎమ్మెల్యే ఏం చేశారని ప్రశ్నించారు. చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే నా తండ్రి పులివర్తి నానికి ఒక్క అవకాశం ఇవ్వాలాని కోరారు. 24 గంటలు అందుబాటులో ఉండి పేదల కష్టాలను తీరుస్తారని వినీల్ భరోసా ఇచ్చారు. మీ సమస్యల పరిష్కారం కోసం పులివర్తి నాని కృషి చేస్తారన్నారు. నిరంతరం ప్రజల మధ్యలో ఉంటారన్నారు. టీడీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అట్టడుగు ప్రజలకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. కొత్త రేషన్ కార్డు, కొత్త పెన్షన్ లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రభుత్వాన్ని ఈ సారి ఇంటికి పంపించడానికి "సిద్ధం"గా ఉండాలని ఆయన తెలిపారు. ఈ వైసిపి పాలనలో విసిగి పోయామని ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తున్నారని పులివర్తి వినీల్ అన్నారు. అన్ని అర్హతలు ఉన్న ఫించన్లు తొలగించారని, ప్రతిచోటా వైసీపీ సానుభూతి పరులకే ఇంటి పట్టాలు మంజూరు చేశారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని సమస్యలకు పరిష్కారం ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి పులివర్తి నానికి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల టిడిపి అధ్యక్షులు తిరుమలరెడ్డి, మండల సీనియర్ నాయకులు జనార్ధన్ చౌదరి, ఉమాపతి నాయుడు, నరసింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి,రామచంద్రపురం మండల మహిళా నాయకురాలు గుణావతి, రావిల్ల గిరిబాబు, విజయ్ కుమార్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, లెక్కల సురేంద్ర నాయుడు, నడవలూరు టిడిపి నాయకులు కమలాకర్ రెడ్డి, కిషోర్ రెడ్డి, సాయి ప్రసాద్ రెడ్డి, చైతన్య రెడ్డి, నాగరాజు, రమేష్, శ్రీనివాసులు రెడ్డి తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హామీలను ఆటకెక్కించిన ఘనుడు చంద్రబాబు

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నాలుగు విడుదల డ్వాక్రా మహిళల అప్పుల మాఫీ క్రింద రాష్ట్రవ్యాప్తంగా 78. 94 లక్షల మంది మహిళల ఖాతాల్లోకి రూ.25. 570 వేల కోట్ల రూపాయలను జమ చేసిన ఘనత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం దేనని అన్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు హామీ ఇచ్చి రుణమాఫీ చేయలేదన్నారు. అప్పట్లో ఉన్న రూ.14,200 కోట్ల రుణాలను వడ్డీతో ఇప్పుడు రూ.25 వేల కోట్లకు చేరిందన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో అనేక మల్టీ నేషనల్ కంపెనీలతో కలిసి చిరు వ్యాపారులను ప్రోత్సహించడం జరిగిందన్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు రుణమాఫీ ప్రకటించడంతో వైఎస్ఆర్సిపి మేనిఫెస్టో కమిటీతో తాను సభ్యుడిగా ఉండి రుణమాఫీ చేద్దామని హామీ ఇవ్వాలని జగన్ ను కోరితే ఆయన హామీ ఇవ్వలేదన్నారు. అర్ధరాత్రి వరకు లెక్కలు వేసి హామీలు నిర్వచనం అలాంటివి చెప్పి ప్రజలను మోసగించడం ఇష్టం లేదని జగన్ చెప్పారని తెలిపారు. రాజన్న తనయుడు కాబట్టి అబద్ధపు హామీలను ఆయన ఇవ్వకుండా తండ్రిని మించిన తనయుడుగా కీర్తింపబడుతున్నాడని కొనియాడారు. చంద్రబాబు అధికారం కోసం సొంత మామ ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచారని తెలిపారు. 2014లో ఇచ్చిన మేనిఫెస్టోను అమలు చేయకుండా ఆటకెక్కించాడని ఎద్దేవ చేశారు. కొన్ని పార్టీలతో కలిసి ప్రజలను మోసగించేందుకు చంద్రబాబు కుయుక్తులు పన్నుతున్నాడని తెలిపారు. రాబోయే ఎన్నికలకు చంద్రబాబు ఇస్తున్న హామీలకు ఏటా రూ.2.50 లక్షల కోట్లు కావాలని వాటిని నెరవేర్చేందుకు రాష్ట్ర బడ్జెట్ చాలదని ఎద్దేవా చేశారు. ఎలాగైనా ప్రజలను మోసగించి అధికారం దక్కించుకోవాలని ఆశతో ఇంటికి ఒక కేజీ బంగారం, మోటార్ సైకిల్, ఇంటికో ఉద్యోగం అంటూ ఎన్నికల హామీలను ఇచ్చి ప్రజలను మోసగించేందుకు సిద్ధమవుతున్నాడని ఆరోపించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసి తిరిగి ధైర్యంగా ఓట్ల కోసం ప్రజల వద్దకు వెళ్లడం నూతన ఉరవడికి శ్రీకారం చుట్టినట్టని మంత్రి పెద్దిరెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయాన్ని మహిళలు పూర్తిగా పరిశీలించి ఎవరు మేలు చేశారో తెలుసుకొని ఓట్లు వేయాలని కోరారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ షన్మోహన్, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, మెప్మా ఎండి విజయలక్ష్మి, టిటిడి బోర్డు మాజీ సభ్యుడు పోకల అశోక్ కుమార్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శులు, పెద్దిరెడ్డి బైరెడ్డిపల్లి రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.ద

## సింగల్ విండోలో
## కొత్త ఓటరు కార్డు జిరాక్స్‌లు ఇవ్వాలి
### సింగల్ విండో చైర్మన్ మునిరత్నంగౌడ్



**శాంతిపురం, మేజర్ న్యూస్:** సింగల్ విండో సొసైటీలో ఓటు హక్కు కలిగిన రైతులందరూ కొత్త ఓటర్ కార్డు పొందేందుకు సంబంధించిన జిరాక్సు ఇవ్వాలని సింగల్ విండో చైర్మన్ మునిరత్నం శుక్రవారం గౌడ్ సీఈవో శివారెడ్డి మేనేజర్ గణేష్ కుమార్ శుక్రవారం తెలిపారు సొసైటీ ఖాతా ఖాతా ఉండి షేర్ ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉంటుందన్నారు ఓటు హక్కు ఉన్న వారందరూ ఆధార్ కార్డ్ రెండు పాస్పోర్ట్ ఫోటోలు, ఫోన్ నెంబరు, పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్ లేదా వన్ బి, అడంగల్ జిరాక్స్ కాపీలు ఈ నెల 12వ తేదీ లోపు సింగిల్ విండో కార్యాలయంలో ఇవ్వాలని వారు కోరారు.

## జాతీయ నులి పురుగుల దినోత్సవం
## విద్యార్థి విద్యార్థులకు మాత్రలు పంపిణీ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న రాజా కుమార్ స్వామి రాజా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు నులిపురుగు నివారణ కొరకు ఆల్బెండజోల్ మాత్రలను ప్రిన్సిపాల్ పి స్వరూప పంపిణీ చేశారు. కలుషితమైన ఆహారము తీసుకోవడం వలన నులిపురుగులు ఏర్పడతాయని నివారణ మాత్రలు తీసు కోవడం ద్వారా రక్తహీనత నియంత్రణ పోషకాల గ్రాహ్యత పెరుగుతుందని పి స్వరూప పేర్కొన్నారు. కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి మరియు ఆగస్టు నెలలో నిర్వహిస్తున్నట్లు డాక్టర్ కమలాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసకులు లక్ష్మి, మునెమ్మ, డాక్టర్ మాధవ నాయుడు, రాజేష్ కుమార్, కృష్ణ, కిషోర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆస్ట్రేలియాలో షోరూంతో
## భారతీయ అభరణాల బ్రాండ్ సృష్టించిన మలబార్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...సిడ్నీ నగరంలో మొట్టమొదటి షోరూంను ఆవిష్కరించడం ద్వారా ఆస్ట్రేలియాలో అభరణాల షోరూం ఏర్పాటు చేసి మలబార్ గోల్డ్, డైమండ్స్ తొలి భారతీయ ఆభరణాల బ్రాండ్గా చరిత్ర సృషించడం హర్షణీయమని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూం హెడ్ రెజీష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ షోరూం ప్రారంభించడంతో 18వ దేశంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వ్యాపారా కార్యకలాపాలను మరింత విస్తరించడాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 6వ అతి పెద్ద జ్యువెలరీ రిటైలర్గా పేరుగాంచిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వివిధ దేశాలలో 340కుపైగా షోరూంలతో విస్తృతమైన రిటైల్ ఆభరణాల వ్యాపారసంస్థగా బలమైన ఉనికిని చాటుకుందని తెలిపారు. సిడ్నీలో తమ గ్రూప్ షోరూంను ప్రముఖ ఆస్ట్రేలియా క్రికెటర్ బ్రెటీ ప్రారంభించిన ఈ కార్యక్రమంలో మలబార్ గ్రూప్ అధినేతలు పాల్గొన్నారని పేర్కొన్నారు.

## తొట్టంబేడు తాహసిల్దార్‌గా శివరామ సుబ్బయ్య బాధ్యతలు స్వీకరణ

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు తహసిల్దార్‌గా ఓజిలి తహసిల్దార్‌గా పనిచేస్తున్న శివరామ సుబ్బయ్యను నియమించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.



## జగనన్న కాలనీకి రాజకీయ గ్రహణం వీడేనా!

వడ్డిపాలెం సమీపంలో ఉన్న స్థలానికి కొందరి ద్వారా చట్టపరమైన అడ్డంకులు తలెత్తడంతో జగనన్న కాలనీ ఏర్పాటుకు ఆటంకం కలిగింది.ఇందిరానగర్ లబ్ధిదారులు లోతుగా ఉన్న ప్రాంతానికి వెళ్లాడానికి లబ్ధిదారులు సుముఖత చూపలేదు.ముస్లింపాలెం లబ్ధిదారులకు ఇచ్చిన స్థలంలో నివాసం ఉండడానికి వారు కూడా సుముఖత చూపకపోవడంతో,ఆ స్థలం కొందరి చేతుల్లో అక్రమణకు గురైయింది.వీరికి ప్రభుత్వం,పక్క మండలం ఐన బుచ్చినాయుడు కండ్రిగ మండలం లోని తలారివెట్టు పంచాయతీలో కొంత భూమిని సేకరించి,అందులో పాఠశాల,కమ్యూనిటీ హాల్,ఉద్యానవనం,రుద్రభూమి తదితర వసతులు చేకూరాలని సుమారు 14 ఎకరాలు పైగా లబ్ధిదారులకు అందించేందుకు సర్వం సిద్ధం చేశారు.కొందరి రాజకీయ దురుద్దేశాల కారణంగా లబ్ధిదారులకు,ప్రస్తుతానికి అందని ద్రాక్షలా మిగిలింది.వీరికి ఇందిరానగర్ లోని ప్రభుత్వభూమి ఆక్రమణలు అడ్డుకుని,అందులో లబ్ధిదారులకు ఇంటి స్థలాలు కేటాయించి ఉంటే,పక్క మండలం వెళ్లే పనిలేదని ఆవేదన చెందారు.ఇకనైనా వరదయ్యపాలెం మండలంలోని అన్ని రాజకీయ పార్టీల వారు అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి,సరైన నిర్ణయం తీసుకుని లబ్ధిదారులకు న్యాయం చేయాలని లబ్ధిదారులు కోరుకుంటున్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుడు సేవలో కన్నడ హీరో దర్శన్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు కన్నడ హీరో దర్శన్ శుక్రవారం శ్రీ కాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు, వారికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి దర్శనం ఆశీర్వచనం అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీకాళహస్తికే ప్రఖ్యాతిగాంచిన కలంకారి కండువాను కప్పి స్వామివారి చిత్రపటాన్ని మరియు ప్రతిమను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, బోర్డు మెంబర్స్ మున్నా, జై శ్యామ్, నందా, సుబ్బరాయులు,శ్రీవారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## తై అమావాస్య సందర్భంగా అన్నదానం

### దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు



అన్నదానం నిర్వహిస్తున్న దేవస్థానం చైర్మన్

**శ్రీ కాళహస్తి, మేజర్‌న్యూస్:** భరద్వాజతీర్థంలో తై అమావాస్య సందర్భంగా శ్రీసత్యవ్రత భాస్కర క్షేత్ర అన్న దాన ట్రస్ట్ వ్యవస్థాపకుడు కీ:శే: గరికపాటి రామచంద్రయ్య పేరుపైన గరికిపాటి రమేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ తై అమావాస్య సందర్భంగా శ్రీ సత్యవ్రత భాస్కర క్షేత్ర అన్న దాన ట్రస్ట్ వ్యవస్థాపకుడు కీ:శే: గరికపాటి రామచంద్రయ్య పేరుపైన గరికిపాటి రమేష్ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ ఈఓ వెంకటసుబ్బయ్య వర్క్ ఇన్స్పెక్టర్ సూర్య ప్రసాద్, మరియు పట్టణ ప్రముఖులు గరికిపాటి చంద్ర, అమర్నాథ్, వాసు యాదవ్, ఢిల్లీ, పసల కుమారస్వామి, బాల గౌడ్, పాల్గొన్నారు.

# తిరుపతి అభివృద్ధిని రాష్ట్రంలో శిఖరాగ్రంలో నిలబెట్టగలిగాం

## వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్



**తిరుపతి సిటీ మేజర్ న్యూస్.** :తిరుపతి అభివృద్ధిని రాష్ట్రంలోని శిఖరాగ్రంలో నిలపడం జరిగిందని తిరుపతి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అన్నారు తిరుపతిలో శు క్రవారం ధోబిఘాట్ వద్ద శ్రీ శ్రీనివాస రజక యువజన సంఘం, అదేవిధంగా యస్ వి యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఉద్యోగులతో, డిపిఆర్ ఫంక్షన్ హాల్లో కొర్లగుంట మహిళలతో నిర్వహించిన ఆత్మీయ సమావేశాల్లో భూమన అభినయ్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అభినయ్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి నగరాభివృద్ధిలో భాగంగా 18 మాస్టర్ ప్లాన్ రోడ్లు, 7 ఫ్రీ లెఫ్ట్ రోడ్లు, 5 స్లిప్ వే రోడ్లు, నగర కూడళ్లను సుందరీకరించామన్నారు. నగరంలో ఎక్కడా ట్రాఫిక్ సమస్యలేకుండా శాశ్వత పరిష్కారం చూపగలిగామని, రానున్న రోజుల్లో మరో 14 మాస్టర్ ప్లాన్ రోడ్లు నిర్మించడానికి ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు. మన పిల్లలు ఉన్నత చదువులు చదివి బయట నగరాలకు వలస వెళ్లాల్సి వస్తోందని, అందుకే యువత ఇక్కడే ఉపాధి పొందేలా తిరుపతికి ఐటీ కంపెనీలు తీసుకొచ్చేలా ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో దేశంలోనే పరిశుభ్రమైన నెంబర్ వన్ నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. అలాగే నగరంలో చిన్న అవాంఛనీయ ఘటనలు జరగకుండా నేర రహిత నగరంగా తయారు చేస్తామని, ఇందులో భాగంగా 4000 సీసీ కెమెరాలు ప్రతి వీధిలో ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. మన తిరుపతి అభివృద్ధి చెందాలని అహర్నిశలు శ్రమించానని, తిరుపతి అభివృద్ధి మీ కళ్ల ముందే కనబడుతోందని, భవిష్యత్తులో మరింతగా అభివృద్ధి చేస్తానని మాట ఇస్తున్నానని అభినయ్ రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికలలో మీ అందరి సహాయసహకారాలు అందించి మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి మన తిరుపతి అభివృద్ధికి భాగస్వాములు కావాలని అభ్యర్థిస్తున్నానని తిరుపతి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, వరికుంట్ల నారాయణ, అమరనాథ్ రెడ్డి, తిరుపతి మునిరామిరెడ్డి నేతృత్వం వహించారు.

## 11న ఘంటసాల వర్ధంతి



**తిరుపతి సిటీ మేజర్ న్యూస్:** గానగంధర్వుడు, అమరగాయకుడు ఘంటసాల 50వ వర్ధంతి ఉత్సవాలను ఈ నెల 11వ తేది నిర్వహిస్తున్నట్లు ఘంటసాల గానకళాపీఠం అధ్యక్షుడు మల్లం విజయకుమార్రెడ్డి తెలిపారు. 11వ తేది ఆదివారం ఉదయం 8 గంటలకు వి.వి.మహల్ సర్కిల్లోని ఘంటసాల విగ్రహానికి అభిషేకం, పుష్పాంజలి సమర్పణ కార్యక్రమాలుంటాయని వివరించారు. ఘంటసాల గానమాధుర్యం మన తెలుగువారు చేసుకున్న పూర్వపుణ్యఫలమని కొనియాడారు. ఆయన గానం చేసిన భగవద్గీత ఒక్కటి జగతఖ్యాతి గాంచిందని తెలుగువారి కీర్తిపతాకగా వెలుగొందుతోందని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు, రాజకీయ ప్రముఖులు అతిధులుగా పాల్గొంటారని చెప్పారు. నగర ప్రముఖులు, ఘంటసాల అభిమానులు, సంగీత ప్రియులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ద

## దాసుకుప్పం సబ్ స్టేషన్ పరిధిలో రేపు విద్యుత్ సరఫరా నిలిపివేతలి

**సత్యవేడు, మేజర్ న్యూస్.** తిరుపతి జిల్లా సత్యవేడు మండలం దాసుకుప్పం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఫిబ్రవరి 10వ తేదీ( రేపు) విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు స్థానిక విద్యుత్ శాఖ ఇంచార్జ్ ఏఈ రాజ్ కిరణ్ పేర్కొన్నారు.సబ్టేషన్ మరమ్మత్తు,విద్యుత్ పోల్స్ వద్ద చెట్లు తొలగింపు వంటి పనులకు గాను శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఇందులో భాగంగానే దాసుకుప్పం నుంచి పేరడం వరకు అన్ని గ్రామాల్లోనూ విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామన్నారు.దీన్ని గమనించి వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

## నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పంగూరు నందు డీ వార్మింగ్ మాత్రల ను మండల విద్యాశాఖాధికారి 2 ఏ దయాకర్ గారి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు..ఈ సందర్భంగా దయాకర్ గారు మాట్లాడుతూ పిల్లలందరూ భోజనానికి ముందు చేతులను పరిశుభ్రం గా కడుక్కోవాలి ,అదేవిధంగా కాలకృత్యాలు తీర్చుకున్న తరువాత సబ్బుతో చేతులు కడుక్కోవాలి ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించి ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందాలని తెలియజేశారు..తదుపరి విద్యార్థులందరికీ మాత్రలు పంపిణీ చేశారు.. కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు మునిరత్నం,ఉపాధ్యాయులు, ఏ.ఎన్.ఎం.మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు..

### గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి,

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాసాగార్డెన్ బాలికల గురుకులంలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కొరకు అర్హులైన విద్యార్థినులు ఈనెల 23వ తేదీ లోపు ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవాలని ఆ గురుకులం ప్రిన్సిపాల్ ప్రభావతి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వెబ్ సైట్ లో ఐదో తరగతి విద్యార్థులు, లో ఇంటర్ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తు చేయడానికి ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఫోన్ నంబర్, రేషన్ కార్డు, విద్యార్థి ఫోటో అందజేయాల్సి ఉంటుందని చెప్పారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థినులకు మార్చి 10న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఐదో తరగతి విద్యార్థులకూ, అదేరోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు.

### పేదల ముంగిట్లోకి వైద్యమే

## జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం

### ఎంపీడీవో చంద్రశేఖర్

**సత్యవేడు, మేజర్ న్యూస్.** పేదల ముంగిట్లోకి వైద్యాన్ని తీసుకెళ్లడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని తిరుపతి జిల్లా సత్యవేడు ఎంపీడీవో చంద్రశేఖర్ చెప్పారు. శుక్రవారం మండల పరిధిలోని సిరణంభూదూరు సచివాలయ పరిధికి సంబంధించి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ప్రాంగణంలో గ్రామ సర్పంచు జానకి అధ్యక్షతన ఎంపీడీవో చంద్రశేఖర్ పర్యవేక్షణలో జగనన్న సురక్ష రెండో విడత క్యాంపు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందన్నారు. వీఆర్వో మోహన్ రాజ్,దాసు కుప్పం పీహెచ్సీ ఎంపిహెచ్ఈఓ సుబ్రమణ్యం,సూపర్వైజర్ నాగజ్యోతి, సిహెచ్ఓ పవన్,ఫార్మాసిస్టు భార్గవి,హెల్త్ అసిస్టెంట్ షణ్ముగం, ఏఎన్ఎంలు సరస్వతి,యమున,ఇంద్రాణి,సుమలత,ఆశా వర్కర్లు రేఖ, రాజులమాత,రంజని,అంగన్వాడీ కార్యకర్త పార్వతి,పలువురు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల భాష ప్రాముఖ్యతపై ప్రత్యేక గెస్ట్ లెక్చర్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**
..ఆంగ్ల భాష ప్రాముఖ్యతపై శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో న్యాయ శాస్త్ర విభాగంలో డాక్టర్ మాధురి పరదేశి ఆధ్వర్యంలో ప్రత్యేక గెస్ట్ లెక్చర్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంగ్ల భాష మన జీవితంలో ఎలా విలీనమైపోయిందో, దాని ప్రాముఖ్యత, అవసరత గురించి "ఇంగ్లీష్ ఇస్ నోమోర్ ఏ ఛాయస్" అనే అంశంపై విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయ శాస్త్ర విభాగపు విద్యార్థినులు, స్టాఫ్ పాల్గొన్నారు.

## మహిళా వర్సిటీలో రచయితతో ముఖాముఖి

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్

శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఆంగ్లశాఖ సాహితీ సమావేశం ఆధ్వర్యంలో "రచయితతో ముఖాముఖి"కార్యక్రమన్ని ప్రముఖ దళిత రచయిత్రి ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూపరాణితో ముఖముఖి శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ రచయిత రాసాని ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసి స్వరూపరాణి రచనలను పరిచయం చేస్తూ ఆమెని, తెలుగు దళిత సాహిత్యంలో మొట్టమొదటి దళిత రచయిత్రిగా అభివర్ణించారు. స్వరూపరాణి రచించిన "మంకెనపువ్వు" కవితా సంపుటి గురించి ప్రస్తావన జరిగింది. ఈ సందర్భంగా స్వరూపరాణి మాట్లాడుతూ, ప్రతి రచన వెనక రచయిత యొక్క అనుభూతి చాలా పాత్ర పోషిస్తుందని, తన రచనలన్నీ తను పొందిన అనుభూతి, తను చూసిన దళిత జీవితం నుండి వచ్చినవే అని పేర్కొన్నారు. సమకాలీన సాహిత్య ప్రపంచంలో కవితల ద్వారానే బహుజన జీవుల బ్రతుకు చిత్రాన్ని ఎక్కువగా ప్రతిఫలించవచ్చని స్వరూపరాణి అభిప్రాయపడ్డారు. ముఖాముఖిలో అన్ని శాఖల నుండి వచ్చిన అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరుపతి నియోజకవర్గ టిడిపి పరిశీలకులుగా చిట్టి బాబు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:**
తిరుపతి నియోజకవర్గ టిడిపి పరిశీలకులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి భీమినేని చిట్టిబాబు నియమితులయ్యారు. చిట్టిబాబు ను మాజీ శాసన సభ్యురాలు సుగుణమ్మ, ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ గురుసాల కిషన్ చంద్, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ బట్టే చాణిక్య ప్రతాప్, నాయకులు ఆయన కలిసి సన్మానించి సత్కరించారు



## బిసి జనం తెలుగుదేశం పార్టీతోనే - శ్రీకాళహస్తి బిసి విభాగం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో పెను మార్పులకు నాంది పలికిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినం నుండి నేటి వరకు బిసి జనం తెలుగుదేశం పార్టీ వెంట నడుస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి పేర్కొన్నారు. తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు గారు సూచించిన విధంగా రాష్ట్రంలో గల అన్ని నియోజకవర్గాలలో మాదిరిగానే నిన్నటి రోజు శ్రీకాళహస్తి నియోజకవర్గ కేంద్రంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జయహో బిసి కార్యక్రమం విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు దశరధాచారి పేర్కొన్నారు. రాబోయే జరుగు అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ 139 కులాల నాయకులు కార్యకర్తలు సుమారు 56% ఉన్నటువంటి బీసీ జనాభా శ్రీ బొజ్జల సుధీర్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ అఖండ మెజార్టీ వచ్చే విధంగా బీసీ వర్గాలు పోరాటం చేయవలసిందిగా పిలుపునిచ్చారురాబోయే రోజులలో కూడా తెలుగుదేశం పార్టీ లోని ప్రతీ ఒక్క బిసి కార్యకర్త ఇదేవిధమైన స్ఫూర్తితో పనిచేసి, తెలుగుదేశం పార్టీకి బిసి వర్గాల మద్దతు కూడగట్టడానికి కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి,డాక్టర్ గుమ్మిడి పూడి దశరథ ఆచారి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వన్య కుల క్షత్రియ సాధికార సభ్యులు మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బి రేణుకాదేవి, తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి ఉమేష్ రావు మోరే, ఎమ్మెస్ రెడ్డి, రామచంద్రయ్య,భాస్కర్ గౌడ్, శ్రీకాళహస్తి నియోజకవర్గం బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిముని రాజా యాదవ్, శ్రీకాళహస్తి టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు పోలూరు శ్రీనివాసరెడ్డి, శ్రీకాళహస్తి టౌన్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తిరికాల ఆనంద గౌడ్, కే కుమార్, జి ప్రకాష్, గోవిందరాజులు, మురళి, మునికృష్ణ, చల్లా గోవిందు, చింత గింజల సునీల్, దుర్గమ్మ, వెంకయ్య ఆచారి, కే గోపాల్, మణికంఠ, చెల్లూరు భాస్కర్, సుబ్రహ్మణ్యం, గణేష్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు,




కాణిపాకం ఆలయ కార్యనిర్వహణాధికారి కార్యాలయం ముందు ఆలయ ఉభయదార్లు ధర్మపోరాటం

### అలయ ఈవోను బదిలీ చేయాలి

## ఆలయ ఛైర్మన్ రాజీనామా చేయాలి

**– కాణిపాకం ఆలయ ఉభయదార్లు డిమాండ్**

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి ఆలయ ఈవో, ఆలయ ఛైర్మెన్‌లు స్థానిక ఆలయ ఉభయదార్లుకు ప్రాధాన్యత ఇవ్వక పోవడం చేత శుక్రవారం ఉదయం ఆలయ ఈవో కార్యాలయం ముందు14 గ్రామాలకు చెందిన ఆలయ ఉభయదార్లు ధర్మ పోరాటం చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయంలో స్థానిక ఉభయదార్లుకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఉభయదార్లు పై ఆలయ ఈవో ,ఆలయ ఛైర్మెన్ లు నిర్లక్ష ధోరణి వ్యవహరిస్తున్నారని అందుకు ఆలయ ఈవోను వెంటనే బదిలీ చేయాలని,ఆలయ ఛైర్మెన్ పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 8 వతేది గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతులు మీదగా కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం వారు ముద్రించిన శ్రీ వరసిద్ధి వినాయక వైభవం, ఉపాసన విధానం గ్రంథమును ఆవిష్కరించడంతో స్థానిక ఉభయదార్లుకు తెలియకనే చేయడం దారుణమన్నారు. దేవస్థానం వారు ముద్రించిన స్వామివారి చరిత్ర గ్రంథం నందు ఆలయ ఉత్సవ ఉభయదార్లు ప్రస్థాపన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ఆలయ ఉభయదార్లు కృషి ఉన్న ఉభయదార్లుకు ఆలయం లో ప్రతి కార్యక్రమంలో ప్రాధాన్యత ఇవ్వడంలేదన్నారు. ఉభయదార్లు డిమాండ్లు తీరే వరకు ధర్మ పోరాటం అగదన్నారు. ఈకార్య క్రమంలో 14 గ్రామాల కాణిపాకం ఆలయ ఉభయదార్లు పాల్గొన్నారు.

## ఇంటింటా, గ్రామగ్రామాన సమస్యలే...

### – టీడీపీ యువనేత పులివర్తి వినీల్

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటింటా, గ్రామగ్రామాన సమస్యలు తిష్ట వేశాయని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఇన్చార్జి, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన రామచంద్రాపురం మండలం, నెన్నూరు పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన మండల నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి వినీల్ ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. మినీ మేనిఫెస్టో లోని అంశాలపై అవగాహన కల్పించారు. ఈ వైసీపీ అరాచక పాలనలో ఇంటి ఇంటిలో సమస్యలు తిష్ట వేశాయని పులివర్తి వినీల్ అన్నారు. ఎక్కడా పర్యటిస్తున్న సమస్యలు వెల్లువెత్తుతున్నాయని పేర్కొన్నారు. నాలుగున్నర ఏళ్లలో ఎమ్మెల్యే ఏం చేశారని ప్రశ్నించారు. చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే నా తండ్రి పులివర్తి నానికి ఒక్క అవకాశం ఇవ్వలాని కోరారు. 24 గంటలు అందుబాటులో ఉండి పేదల కష్టాలను తీరుస్తారని వినీల్ భరోసా ఇచ్చారు. మీ సమస్యల పరిష్కారం కోసం పులివర్తి నాని కృషి చేస్తారన్నారు. నిరంతరం ప్రజల మధ్యలో ఉంటారన్నారు. టీడీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అట్టడుగు ప్రజలకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. కొత్త రేషన్ కార్డు, కొత్త పెన్షన్ లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రభుత్వాన్ని ఈ సారి ఇంటికి పంపించడానికి "సిద్ధం"గా ఉండాలని ఆయన తెలిపారు. ఈ వైసిపి పాలనలో విసిగి పోయామని ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తున్నారని పులివర్తి వినీల్ అన్నారు. అన్ని అర్హతలు ఉన్న ఫించన్లు తొలగించారని, ప్రతిచోటా వైసీపీ సానుభూతి పరులకే ఇంటి పట్టాలు మంజూరు చేశారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని సమస్యలకు పరిష్కారం ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి పులివర్తి నానికి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల టిడిపి అధ్యక్షులు తిరుమలరెడ్డి, మండల సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి, ఉమాపతి నాయుడు, నరసింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి, రామచంద్రపురం మండల మహిళా నాయకురాలు గుణావతి, రావిల్ల గిరిబాబు, విజయ్ కుమార్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, లెక్కల సురేంద్ర నాయుడు, నడవలూరు టిడిపి నాయకులు కమలాకర్ రెడ్డి, కిషోర్ రెడ్డి, సాయి ప్రసాద్ రెడ్డి, చైతన్య రెడ్డి, నాగరాజు, రమేష్, శ్రీనివాసులు రెడ్డి తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# క్రమశిక్షణకు మారుపేరుగా నిలవాలి

**– 215 మంది విద్యార్థులకు అఛీవర్ అవార్డులు ప్రదానం చేసిన ఈవో ఏవి.ధర్మారెడ్డి**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులతో టీటీడీ నిర్వహిస్తున్న కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులందరూ ఎంతో అదృష్టవంతులని టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచి ఇతర కళాశాలల విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. మహతి ఆడిటోరియంలో శుక్రవారం సాయంత్రం స్టూడెంట్స్ సక్సెస్ మీట్ – అఛీవర్ అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. అకడమిక్స్, ఎన్.సి.సి, ఎన్ఎస్ఎస్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్, కల్చరల్, కో కరికులర్, కాంపిటీటివ్ ఎగ్జామ్స్, ప్లేస్మెంట్స్ తదితర అంశాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 215 మంది విద్యార్థిని విద్యార్థులకు ఈ సందర్భంగా 5 గ్రాముల వెండి డాలర్, ప్రశంసాపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చే సిన ఈవో ధర్మారెడ్డి మాట్లాడుతూ టీటీడీ ఆధ్వర్యంలోని 27 విద్యా సంస్థల విద్యార్థులందరినీ ఒక వేదికపైకి తీసుకొచ్చి అవార్డులు అందించడం ఎంతో సంతోషకరమన్నారు. అధ్యాపకులు విద్యార్థుల క్రమ శిక్షణ విషయంలో రాజీ పడకుండా చక్కగా చూసుకోవాలని, అవసరమైన పక్షంలో వారి తల్లిదండ్రులను పిలిచి కౌన్సెలింగ్ కూడా ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు కూడా అధ్యాపకుల పట్ల గౌరవభా వంతో మెలిగి బాగా చదువుకోవాలని కోరారు. కళాశాలల్లో అధ్యాప కుల కొరతను తీర్చేందుకు త్వరలో 120 మంది జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ లెక్చరర్ల నియామకానికి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. టీటీడీ విద్యార్థులు అంకితభావం, ఏకాగ్రతతో బాగా చదువుకుని వారు కోరు కున్న ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఈవో ఆకాంక్షించారు. టీటీడీ జెఈఓ సదా భార్గవి మాట్లాడుతూ విద్య కొనబడకూడదు, అమ్మబడకూ డదు అనే మహోన్నత లక్ష్యంతో టీటీడీ విద్యాసంస్థలను నిర్వహి స్తోందని, ఇక్కడి సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని చక్కగా విద్యనభ్యసించాలని కోరారు. అదేవిధంగా విద్యార్థులకు ఔట్ డోర్ టూర్ ఏర్పాటుచేసి పలు వైజ్ఞానిక విషయాలు తెలుసుకొనే అవ కాశం కల్పించాలన్నారు. స్వామివారి అనుగ్రహంతో విద్యాసంస్థలను భవిష్యత్తులోనూ టీటీడీనే నిర్వహించాలని ఈ సందర్భంగా ఈవోను జెఈవో కోరారు. ఎస్వీ వేద వర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదా శివమూర్తి మాట్లాడుతూ ఈ ప్రపంచంలో విజయం మాత్రమే ఉందని, పరాజయం లేదని, అపజయంలో కూడా కొత్త విషయాలను నేర్చుకుని విజయంగా మార్చుకోవాలని సూచించారు. విద్యార్థులు ఇతరులను పోటీగా భావించరాదని, మీతో మీరే పోటీపడి అనుకున్న స్థాయికి చేరుకోవాలని సూచించారు. టీటీడీ ముఖ్య గణాంకాధికారి శేషశైలేంద్ర మాట్లాడుతూ టీటీడీ విద్యార్థులకు విద్యతో పాటు ఆర్ష విజ్ఞానాన్ని బోధించాలని, తద్వారా వారిని ఆధ్యాత్మికంగా జ్ఞానవంతులను చేయాలని కోరారు. సనాతన ధర్మంలోని పలు వైజ్ఞానిక విషయాలను విద్యార్థులకు బోధిం చాలన్నారు. టీటీడీ విద్యాశాఖాధికారి డా. ఎం.భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఒకే మేనేజ్మెంట్ ఆధ్వర్యంలోని మూడు కళాశాలలకు న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్‌తో పాటు అటానమస్ హెూదా రావడం చారిత్రకమైన విషయం అన్నారు. టీటీడీ ఆధ్వర్యంలో 27 విద్యాసంస్థలు, ఆరు వేద పాఠశాలలు ఉన్నాయని, మొత్తం దాదాపు 20వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలియజేశారు. ఏపీఆర్ఓ కుమారి పి.నీలిమ, శ్రీపద్మావతి మహిళా డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకురాలు డా. కృష్ణవేణి, ఎస్వీ సంగీత కళాశాల హరికథ విభాగం అధ్యాపకులు వెంకటేశ్వర్లు వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ విద్యా విభాగం సలహాదారు ఎల్ఆర్.మోహన్ కుమార్ రెడ్డి, కళాశాలల ప్రిన్సిపాళ్లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి సన్నిధిలో జిజేఎం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లా సిరిపురం లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గోల్డెన్ టెంపుల్ నందు గల లక్ష్మీదేవికి శుక్రవారం జిజేఎం చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ గురజాల జగన్ మోహన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2024 వ సంవత్సరం సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన పార్టీలు అత్యధిక మెజార్టీ సాధించి ప్రభుత్వాన్ని నెలకొల్పి మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అమ్మవారిని వేసుకోవడం జరిగిందన్నారు. ఈ పూజ కార్యక్రమంలో జిజేయం తల్లితండ్రులు, తెలుగుదేశం నాయకులు హేమాద్రి నాయుడు పాల్గొనడం జరిగింది.


లక్ష్మీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న జి జేఎం చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ గురజాల జగన్ మోహన్

## జగనన్న పాలనలో మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

**– మేయర్ ఎస్ అముద, ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానంద రెడ్డి**
**– చిత్తూరులో ఘనంగా వైయస్సార్ ఆసరా సంబరాలు**
**– మహిళలకు రూ.18.86 కోట్ల పంపిణీ**

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని, ప్రతి సంక్షేమ పథకం లోనూ వారికి అగ్రతాంబూలం వేశారని నగర మేయర్ ఎస్ అముద చెప్పారు. వైయస్సార్ చేయూత నాలుగో విడత సంబరాలు కార్యక్రమం చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో శుక్రవారం ఘనంగా జరిగింది. మెప్మా మిషన్ డైరెక్టర్ విజయలక్ష్మి, నగర కమిషనర్ డా. జె అరుణ ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానంద రెడ్డి, డిప్యూటీ మేయర్లు ఆర్ చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి, మెప్మా పీడీ రాధమ్మ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్నాయన్నారు. గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళలు గతంలో చెల్లించిన రుణాలను నాలుగు విడతల్లో పూర్తిగా చెల్లించడం జరిగిందన్నారు. హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానంద్ రెడ్డి మాట్లాడుతూ.. శుక్రవారం మహాలక్ష్మికి ఇష్టమైన రోజు అని, ఇదే రోజు వైయస్సార్ ఆసరా నాలుగో విడత నిధులు మహిళలకు అందుతోందన్నారు. రాష్ట్రంలో మహిళలు మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. 2019 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటినీ ముఖ్యమంత్రి నెరవేరుస్తున్నారని, ఇదే సమయంలో డ్వాక్రా రుణాలను నాలుగు విడతల్లో తిరిగి చెల్లించి కోట్లాది కుటుంబాల్లో ఆనందం నింపారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతోందని, పేదరికమే అర్హతగా ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలను అందిస్తున్నట్లు వివరించారు. మెప్మా మిషన్ డైరెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. స్వయం సహాయ సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వైయస్సార్ ఆసరా ద్వారా మహిళలు గతంలో చెల్లించిన రుణాలకు సంబంధించి మొత్తాన్ని ప్రస్తుతం తిరిగి చెల్లించినట్లు చెప్పారు. కమిషనర్ డా. జె అరుణ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో 2,071 స్వయం సహాయ సంఘాలకు సంబంధించి రూ.18.86 కోట్ల వైయస్సార్ ఆసరా నిధులు విడుదలైనట్లు చెప్పారు. వైయస్సార్ ఆసరా నాలుగో విడత రూ.18.86 కోట్ల మెగా చెక్కును ఈ సందర్భంగా అతిథులు డ్వాక్రా మహిళలకు పంపిణీ చేశారు. వైయస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాల్లో భాగంగా నాగయ్య కళాక్షేత్రంలో పండుగ వాతావరణం నెలకొంది. సంప్రదాయబద్ధంగా రంగవల్లులు, పుష్పాలు, తోరణాలతో కళాక్షేత్రాన్ని సుందరంగా అలంకరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బాలికల నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్ చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీఎంఎం గోపి, సచివాలయ కన్వీనర్లు, ఇతర ప్రముఖ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



## సంపూర్ణంగా ఓటు హక్కు వినియోగించుకోండి

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో పానాటూరు గ్రామ పంచాయతీలో ఓటు హక్కుపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వెలుగు సిసి లోకనాథ్ రెడ్డి, మహిళా సంఘాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు సంపూర్ణంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు మహిళా సంఘాల సభ్యుల ద్వారా గ్రామంలో ఓటర్ల పై అవగాహన కల్పించారు. కొత్త ఓటర్ల ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ప్రతి పౌరుడికి మూల ఆయుధం ఓటు ఆ ఓటును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసి లోకనాథరెడ్డి, మరియు మహిళా సంఘాలు ,సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.


అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

## భౌతిక కాయానికి నివాళులు అర్పించిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి



**ఐరాల, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజక వర్గం, ఐరాల మండలం, కుల్లంపల్లె గ్రామంకు చేందిన తవణంపల్లె మండలం ఈనాడు రిపోర్టర్ హేమశేఖర్ తండ్రి గారైన జి.సుబ్రహ్మణ్యం(72) ఆకస్మికంగా మృతి చెందిన వార్త తెలుసుకున్న డాక్టర్ కలికిరి మురళి మోహన్, హేమశేఖర్ నివాసం వద్దకు చేరుకుని సుబ్రహ్మణ్యం భౌతికకాయంను పూతలపట్టు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళి మోహన్ సందర్శించి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను కలికిరి మురళిమోహన్‌లు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు హరిబాబు నాయుడు, పుత్రమద్ది గిరిలతో పాటు స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి పేద ప్రజల ముంగిట ప్రభుత్వ వైద్య సేవలు

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండలంలోని రాసనపల్లి గ్రామ పరిధిలో ఈరోజు ప్రతి ఇంటి వద్దకే ఉచిత వైద్య సేవలు డాక్టర్ అనూష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆరోగ్యమే ఉండటమే జగన్ ప్రభుత్వ కర్తవ్యమని డాక్టర్ అనూష తెలిపారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎవరికైనా జ్వరం, దగ్గు తలనొప్పి, విరోచనాలు, మొదలైన సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. నీటిని నిల్వ ఉండకుండా చూడాలని నీటిని నిల్వ ఉంచితే దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకుతుందని ఆమె ప్రజలకు సూచించారు. ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండడమే జగన్మోహన్ రెడ్డి ఆశయమని ఆమె తెలిపారు. మంచాన బారిన పడిన రోగులను తమ ఇంటి వద్దకే డాక్టర్ బృందంతో పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు .కంటి సమస్యలు ఉంటే కంటి పరీక్షల ద్వారా పరీక్షించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 67మంది ఓపి ద్వారా పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష, ఉమామహేశ్వరి, మల్లికా, అన్నపూర్ణ, శిరీష 104 ప్రవీణ్ సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ అనూష

## వ్యక్తిగత పరిశుభ్రతతో జీవించండి

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంవారి సహకారంతో శుక్రవారం జాతీయ నులిపురుగుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత కలిగి ఉండండి సంపూర్ణ ఆరోగ్యంతో జీవించండి అని విద్యార్థులను ఉద్దేశించి ఉద్బోధించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి నులిపురుగుల మీద అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ సీ ఎన్ లతా, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ హరిబాబు, గోపికృష్ణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మంజుల విద్యార్థులు పాల్గొన్నారు.





## ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా మార్ట్‌లో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండలంలోని చంద్రగిరి వైఎస్ఆర్ మహిళా మార్ట్ లో విక్లీ వన్డే ప్రకృతి వ్యసాయ ఉత్పత్తుల స్టాల్ ను తిరుపతి జిల్లా ప్రకృతి వ్యసాయం విభాగం ..డిపిఎం షణ్ముగం ప్రారంభించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి షణ్ముగం మాట్లాడుతూ మహిళా మార్ట్ లో వస్తువులు కొనుగోలు చేసి ఇక్కడే వారికి కావాల్సిన కూరగాయలు, ఆకు కూరలు కూడా మార్ట్ వద్దే కొనుగోలు చేసే విధంగా ఇక్కడ స్టాల్ ను ఏర్పాటు చెయ్యడం జరిగిందని వివరించారు. స్టాల్ లో ప్రకృతి వ్యసాయ పద్దతిలో పండించిన ఆకు కూరలు– గోంగూర, చుక్కకూర, సిర్రాకు, మెంతికూర, కొత్తిమీర, గురిగాకు, మునగాకు, కూరగాయలు – చిక్కుడు, బెండ, వంగ, టమోటా, కూర అరటి, వీటితో పాటుగా తీగజాతి, దుంప జాతీ మొదలకు ఉత్పత్తులు ఎటువంటి రసాయనలు, పురుగుమందులు వాడకుండా పండించిన ఉత్పత్తులను ఈ స్టాల్ లో ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని



వివరించారు. చుట్టుపక్కల గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ పద్దతిలో పండించిన ఉత్పత్తులను ప్రతి శుక్రవారం జరిగే ఈ సంతలో ఈ స్టాల్‌లో వారి ఉత్పత్తులను అమ్ముకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం పట్టాభి రెడ్డి , ఎస్ఆర్పి భానుమూర్తి, ఎఫ్ ఎఫ్ ఏ మధు ఎంటిలు శ్రీదేవి, రాగమ్మ పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాంగ్రెస్ పార్టీ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాంగ్రెస్ పార్టీని పిసిసి ఉపాధ్యక్షుడు చింతకుంట వేణుగోపాల్ రెడ్డి శుక్రవారం మండలంలోని రాయలచెరువు కట్ట సమీపంలో ఉన్న ఓ ప్రయివేట్ కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రమాణ స్వీకారం మహెూత్సవం, కార్యకర్తలు సమావేశం జరిగింది



ఈసందర్భంగా చిట్టత్తూ గ్రామానికి చెందిన తూకివాకం ఓం ప్రకాష్ రెడ్డి మండల అధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేశారు. అదే గ్రామానికి చెందిన బాలచంద్ర కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి నాయకులు వారధిగా నిలవాలన్నారు ప్రజలు ఓటు హక్కుతో ప్రభుత్వాలను మార్చే శక్తి ఉందన్నారు నియోజకవర్గంలో ఏ మండలంలోనైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకపోతే అధికారులను ఎక్కడికక్కడే నిలదీస్తామని హెచ్చరించారు. చంద్రగిరి నియోజకవర్గ డాక్టర్ ఇంచార్జి కె వి ఎస్ వాసు మాట్లాడుతూ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొణిదెల రాజేంద్ర, కిరణ్ కుమార్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, సురేష్, ఉషా రెడ్డి, కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

## హరిబాబునాయుడు జన్మదిన వేడుకలు

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** చిత్తూరు పార్లమెంట్ కార్యదర్శి వీరేపల్లి హరి బాబు నాయుడు 59వ జన్మదిన వేడుకలను చిత్తూరు నగరంలో ఘనంగా జరుపుకు న్నారు. ఈసందర్భంగా చిత్తూరు టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు రాము, మనోహర్, వెంకటేష్, కలవ గుంట కార్తిక్, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



## బొమ్మయ్యగారి పల్లి ఉన్నత పాఠశాలకు వాటర్ ప్లాంట్ విరాళం



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** బొమ్మయ్యగారి పల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులకు సురక్షితమైన తాగు నీరు అందించాలనే ఉద్దేశంతో విర్బాక్ యానిమల్ హెల్త్ ఇండియా కంపెనీ జిల్లా మేనేజర్ దాత తిరుపతి రెడ్డి వాటర్ ప్లాంట్ ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా బొమ్మయ్యగారి పల్లి ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్యూరిఫైయర్ వాటర్ తాగడం వలన వ్యాధులను నివారించవచ్చన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందించడం సంతృప్తికరంగా ఉందన్నారు. ఈ పరికరాన్ని విద్యార్థులు జాగ్రత్త ఉపయోగించుకోవాలని సూచించారు. వాటర్ ప్లాంట్ విలువ సుమారు రూ. 20 వేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నగొట్టిగల్లు ఏడీ రమణయ్య, మండల పశువైద్యాధికారి శ్రీధర్, ప్రధానోపాధ్యాయురాలు హైమావతి, కంపెనీ ప్రతినిధులు దిలీప్, సిరాజుద్దీన్, మణికంఠ, విజయ్, ఉపాధ్యాయులు హాఫీజుల్లా, రమేష్, రెడ్డెప్ప నాయుడు, నారాయణ, ప్రకాష్, రంగారెడ్డి, జాఫర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్ ను సందర్శించిన కేంద్ర బృంద సభ్యులు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పరికిదొన గ్రామపంచాయతీ నందుగల డాక్టర్ వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్‌ను కేంద్ర క్వాలిటీ అస్యూరెన్స్ టీం సభ్యులు డాక్టర్ రోనక్ శర్మ, డాక్టర్ పవేన్ థాన్ సందర్శించారు. ఈ సందర్భముగా రికార్డులన్నింటినీ పరిశీలించారు. గ్రామం లోని గర్భిణీ స్త్రీలను, బాలింతలను, వారికి అందుతున్న సేవలను గురించి ఆరాతీశారు. విలేజ్ హెల్త్ క్లీనిక్ సేవలు సంతతప్తికరంగా ఉన్నాయని భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలను అందించుటకు ప్రణాళికను తయారుచేశారు.ఆయుస్మాన్ భారత్ ఆరోగ్య శ్రీ కార్డుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మిదేవి, డాక్టర్ జి.పవన్ కుమార్,యం.యల్.హెచ్.పి లు ధరణి,శిరీష,మాధవి, నీరజలు, సూపర్ వైజర్ జమున, ఏ.యన్.యం. విజయ, ఆశాకార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా కుప్పం చెరువు కట్ట చుట్టూ ఫెన్సింగ్ వర్క్ సుమారు 80%శాతం పనులు పూర్తి అయ్యాయి ఇంకా 20% పనులను కూడా త్వరగా పూర్తిచేసి పట్టణ వాసులకు చెరువు చుట్టూ ఇంటర్ లాకింగ్ టైల్స్ ఫుట్పాత్‌ను వెడల్పు చేయడం జరుగుతుంది.. అని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ తెలిపారు. దీనివలన పట్టణవాసులు పెద్దలు పిల్లలు కూడా ఎటువంటి ప్రమాదం లేకుండా వాకింగ్ చేయడానికి వీలుంటుంది అని తెలిపారు. అదేవిధంగా చెరువులో వేసే చెత్తా చెదారాలను కూడా అరికట్టవచ్చు.. అన్నారు.ఈ పనులను శుక్రవారం కుప్పం మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సయ్యద్ అలీ, నాగరాజు, అరవింద్, వార్డ్ ఇంచార్జ మనోహర్, ఆంజనేయ స్వామి గుడి చైర్మన్ కుమరేషన్ ,రత్న, రాజ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ నులిపురుగుల దినోత్సవం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రతి పాఠశాలలో, అంగన్‌వాడి సెంటర్‌లో జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని, పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన నులిపులుగుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅథిదిగా పాల్గొన్న మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ ఒకటి నుండి పంతొమ్మిది సంవత్సరాల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు ఉచితంగా పపిణీ చేశామని, రెండు సంవత్సరాల లోపల వయస్సుగల పిల్లలకు అర్థం మాత్రవేయించామని,రెండు సంవత్సరాలు వయస్సు పైబడిన పిల్లలకు ఒక మాత్ర వేయించామని,మండలం లో మొత్తం 9149 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఇచ్చామని,99శాతం అచీవ్ మెంట్ పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుబ్రమణ్యం, కళాశాల సిబ్బంది,ఏ.యన్.యం.లత మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## వారపుసంత పరిశుభ్రంగా ఉంచాలి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పట్టణం లోని వారపు సంత ప్రాంతము పరిశుభ్రంగా ఉంచుటకు వార్డు శానిటేషన్, సెక్రటరిలు తగిన చర్యలు తీసుకోవాలని పలమనేరు పురపాలక కమీషనర్ ఆదేశించారు. వారానికి రెండు రోజులు వారపు సంత ప్రాంతం పరిశభ్రంగా ఉంచాలని, రోడ్డుకు ఇరువైపులా గల అంగల్ల వారు, చికెన్ షాప్ వారు ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించరాదన్నారు. ఈ ప్రజారోగ్య శాఖా నందు గల వర్కర్స్‌లు తడి చెత్త,పొడి చెత్త వేరువేరుగా సేకరించాలన్నారు. అదే విధంగా ప్రజల వద్ద నుండి తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా తీసుకోవాలని వార్డు శానిటేషన్ సెక్రటరి మరియు వర్కర్స్ లకు అదేశాలిచ్చారు. పట్టణ ప్రజలు వీధులలో మరియు రోడ్లపై ఎటువంటి చెత్తాచెదారం వేయకుండా శుభ్రంగా ఉంచుటకు సహకరించవలసిందిగా ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. ప్రజల సహకారంతో పలమనేరు పట్టణంలో స్వచ్ఛ పలమనేరుగా అగ్రస్థానంలో నిలుపుటకు సహకారం అందించగలరని కూడా కమిషనర్ కోరారు. తదుపరి నులి పురుగుల మందులను పలమనేరు పట్టణములో గల పాఠశాల పిల్లలకు వార్డు హెల్త్ సెక్రటరీల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్స్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ శానిటరీ సెక్రటరీలు, ఇతర మునిసిపల్ సిబ్బంది పాల్గొనారు.

## బహుళ జాతి సంస్థకు 26 మంది విజయం విద్యార్థుల ఎంపిక



బహుళ జాతి సంస్థకు ఎంపికైన విద్యార్థులతో విజయం విద్యాసంస్థల అధినేత తేజో మూర్తి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రముఖ బహుళ జాతి సంస్థ (24) 7 ఏఐ వారు ఈ నెల 6, 7 తేదీలలో నగరం లోని స్థానిక విజయం సైన్స్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో నిర్వ హించిన ప్రాంగణ ఎంపిక యొక్క తుది ఫలితాలు శనివారం విడుదల చేయడం జరిగిందని, అందులో విజయం కళాశా లలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 26 మంచి ఎంపికయినట్లు విజయం విద్యాసంస్థల అధినేత డా. ఎం. తేజోమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. కమ్యూనికేషన్ స్కిల్స్, గ్రూపు డిస్కషన్ ఆపరేషన్స్ రౌండ్, హెచ్ ఆర్ రౌండ్ ప్రక్రియల ద్వారా నిర్వహించిన ఈ నియమకాలలో తుదిగా 26 మంది ఎంపికయ్యారని ఆయన తెలిపారు. వీరందరికి రూ.2,40,000 వార్షిక వేతనంగా ఎంపికయిన విద్యార్థిని, విద్యార్థులను ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ శైలజామూర్తి అధ్యాపక బృందం అభినందించారన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన తహశీల్దార్



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా శుక్రవారం రేణి గుంట పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన రేణిగుంట మండల తహశీల్దార్ నాగేశ్వరావు. పట్టణంలోని కేంద్రాలలో గల సౌకర్యాలను పరిశీలించి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సురేష్ బాబు, గ్రామ సచ్చవాలయ వీఆర్వో చంద్రశేఖర్, కిషోర్ , సర్వేరు యువరాజు, పలువు సిబ్బంది పాల్గొన్నారు.

## లింగాపురంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పెద్దపంజాణి మండలం లింగాపురం గ్రామ సచివాలయంలో శుక్రవారం స్థానిక ఎంపీడీవో అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో నిర్వహించారు. దేశంలోని ప్రతి బిడ్డను పురుగుల రహితంగా మార్చడానికి భారత ప్రభుత్వ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తక్కువ వ్యవధిలో పెద్ద సంఖ్యలో పిల్లలకు చేరువయ్యే అతిపెద్ద ప్రజారోగ్య కార్యక్రమం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం అని ఈ సందర్భంగా ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంపీపీ పాఠశాలలోని విద్యార్థులకు ఆల్బెండజాల్ మాత్రలను పంపిణీ చేశారు. 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ వారి సంపూర్ణ ఆరోగ్యం, పోషకాహార స్థితి, విద్య, నాణ్యతను మెరుగుపరచడానికి పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా నులిపురుగులను నిర్మూలించడం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపంజాణి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది, మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్ర విభాగం, టాటా ట్రస్ట్ ఆఫ్ క్యాన్సర్ ఫ్రీ ఇండియా వారి సంయుక్త ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్ పై మహిళలకు అవగాహన కల్పించారు. శుక్రవారం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులాపతి, ఆచార్య డి.భారతి ముఖ్యఅతిథిగా, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ స్వీకార్ టాటా ట్రస్ట్ క్యాన్సర్ హాస్పిటల్ గౌరవ అతిథిగా డాక్టర్.పి.వి.హేమంత్ కుమార్‌గా వ్యావహరించారు. ఈ సందర్భంగా ఆచార్య డి భారతి మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్యల్లో సర్వైకల్ క్యాన్సర్ ఒకటి అని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఆరుగురిలో ఒకరు క్యాన్సర్ బారిన పడి మృతి చెందుతున్నారు. 2050 సంవత్సరానికి క్యాన్సర్స్ బారిన పడే మృతుల సంఖ్య 77 శాతం పెరుగుతుందని తెలిపారు. సర్వైకల్ క్యాన్సర్ని తొలి దశలోని గుర్తించడం వలన దీనిని పూర్తిగా నయం చేయవచ్చని చెప్పారు. డాక్టర్ పి.వి.హేమంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఎవరికైనా క్యాన్సర్‌పై అవగాహన కలిగిస్తూ అసలు సర్వేకల్ క్యాన్సర్ అనేది ఉండకుండా అందరూ ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని ఆశయంతో పని చేస్తున్నట్లు తెలిపారు. స్క్రీనింగ్ పరీక్షలు కూడా చేస్తామని చెప్పారు. తర్వాత లక్ష్మీ సంధ్య మాట్లాడుతూ సర్వేకల్ క్యాన్సర్ రావడానికి గల కారణాలు తెలియజేశారు ఇది వంశపారంపర్యం, వాతావరణ ప్రభావం ఇందులో భాగంగా పొగ తాగడం, మద్యం తాగడం, అధిక బరువు వంటి కారణాలు సర్వైకల్ క్యాన్సర్‌కి దారితీస్తాయన్నారు. మొదటిదశలో సర్జరీ ద్వారా సర్వైకల్ క్యాన్సర్‌ను నివారిస్తారు. రెండవ దశలో, మూడవ దశలో, నాలుగో దశలో బ్రాకీ తెరపి, కీమో తెరపి, రేడియేషన్ ఇస్తారన్నారు. జీవనశైలిలో మార్పులను తీసుకురావడం ద్వారా క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చు మంచి ఆహార అలవాట్లు వ్యాయామం, తగినంత నిద్ర ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ కోఆర్డినేటర్ డాక్టర్.కే.హైమావతి, డాక్టర్.లక్ష్మీ సంధ్య పాల్గొన్నారు.



## నులి పురుగులు నుంచి రక్షించుకోవాలి

చంద్రగిరి, మేజర్‌న్యూస్: జాతీయ నూలిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గ్రామీణ ఆరోగ్య శిక్షణ కేంద్రం హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శశికళ ఆధ్వర్యంలో కొత్తపేట లోని గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో నూలి పురుగుల నివారణకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ 400 మిల్లిగ్రాముల మాత్రలు రెండు సంవత్సరాలు పైబడి 19 సంవత్సరాల వయసు వరకు ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. రక్తహీనతకు కారణమయ్యే ఈ నులిపురుగుల అంతం చేయడానికి ఆయుధం వ్యక్తిగత పరిశుభ్రత అనే భోజనానికి ముందర మలవిసర్జన తరువాత చేతులు సోపుతో శుభ్రపరచుకోవాలని చెప్పారు .వారానికి ఒకసారి గోళ్ళు కత్తిరించుకోవాలని, బహిర్గతంగా మలవిసర్జన చేయరాదని, ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వాడాలని కాళ్లకు పాదరక్షలు ధరించాలని, కూరగాయలు పండ్లు శుభ్రంగా కడిగి తీసుకోవాలన్నారు, ఆహార పదార్థాలపై మూతలు ఉంచుకోవాలని తెలిపారు. తిరుపతి గవర్నమెంట్ నర్సింగ్ స్కూల్ పిల్లలు వివిధ రకాల చార్ట్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి,హెల్త్ ఎడ్యుకేటర్ ఎం. టాటాబాయి ,పీహెచ్ఎన్ పద్మమ్మ సూపర్వైజర్ నారాయణ రాజు, సుజాత పర్వీన్, ప్రమీల,గిరిజ, లెక్చరర్స్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## కరాటి శీనుకు ఘన సన్మానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవరసిద్ధి వినాయక మహొత్సవ కమిటీ సభ్యులు కరాటి శీను రాయల్ ఈఎస్ఐ హాస్పిటల్ సభ్యులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం వినాయక మహొత్సవం కమిటీ సభ్యులు గుండాల గోపీనాథ్‌రెడ్డి, నవీన్ కుమార్, ఎస్‌విఎం వెంకటేష్, డిపి ఆనంద్ తొండము నాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, కొండే చెంగారెడ్డి, చెన్నం నవీన్, పార్థసారథి, నవీన్ రాయల్, వాసు, కిరణ్, మనీ కళ్యాణ్ పాల్గొని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు నులి పురుగు మందులు పంపిణీ



విద్యార్థులకు నులి పురుగు మాత్రలు పంపిణీ చేస్తున్న సిబ్బంది

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** జాతీయ నులి పురుగు దినోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలను ఆరోగ్య సిబ్బంది శుక్రవారం పంపిణీ చేశారు. ఒకటవ సంవత్సరం నుండి 18 సంవత్సరాల లోపు పిల్లలకు నులి పురుగు మాటలను వాడాలని వారు చూపించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం ఎర్ర సానమ్మ, ఆశ వర్కర్ గీత, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## నులిపురుగులతో పిల్లల్లో ఎదుగుదల నిలిచిపోతుంది



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** డి వార్మింగ్ డే కార్యక్రమంలో కత్తిరిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ హేమ తెలియజేశారు. పిల్లల కడుపులో నులి పురుగులు సంక్రమిస్తే వారిలో ఎదుగుదల నిలిచిపోతుందని శుక్రవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని ఆర్కే విబీపేట ప్రాథమిక పాఠశాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా టీకాల అధికారి డాక్టర్ రవి రాజు కలిసి పలువురు విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ రవి రాజుగారు మాట్లాడుతూ 19 లోపు పిల్లలపై నూలి పురుగుల ప్రభావం అధికంగా చూపుతుందన్నారు. ముఖ్యంగా అపరిశుభ్రత, కలుషిత ఆహారం తీసుకోవడం,బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన తదితర కారణాల వల్లే పిల్లల్లో నులిపురుగులు సంక్రమిస్తాయన్నారు. ఇదే గాక పిల్లల పేగుల్లో మూడురకాల నులిపురుగులు సంక్రమించడానికి అవకాశం ఉందన్నారు. ఏలిగ పాములు, కొంకి పురుగు, చుట్ట పాములు ఇందులో ఉన్నట్టు ఆయన వివరించారు. ఇది 5.5 అడుగుల వరకు పెరిగి 25 ఏళ్ల పాటు జీవిస్తాయన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు వాడడం వల్ల కడుపులోని నులిపురుగులు తగ్గిపోతాయన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ మాత్రలను వాడుకోవాలన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం.. వ్యక్తి అరెస్టు



ఐరాల, మేజర్ న్యూస్: ఐరాల మండలం తెల్లగుండ్ల పల్లి గ్రామంలో ఉన్న శివ కుమార్ (మాజీ పోలీస్ హెూం గార్డు) కర్ణాటక టెట్ర మద్యం25 ప్యాకెట్లు అమ్ముతుండగా రాబడిన సనాచారం మేరకు ఐరాల పోలీసులు శుక్రవారం పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఐరాల ఎస్ఐ వెంక టేశ్వర్లు తెలిపారు. శివ కుమార్‌ను విచారించగా చిత్తూరు తెనిబండ నందు నివాసం ఉన్న అశోక్ వద్ద ఒకరేటుకు తెచ్చుకొని మరొక రేటుకు అమ్ముతున్నట్లు శివకుమార్ వెల్లడించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## 14 న కాణిపాకం ఆలయంలో వసంత పంచమి వేడుకలు

**ఐర్యాల, మేజర్ న్యూస్ :** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి ఆస్థాన మండపంలో సరస్వతి దేవి జన్మదిన పర్వదినాన్ని పురష్కరించు కొని ఈనెల 14 వతేది ఉదయం 7 గంటల నుంచి వసంత పంచమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో వెంకటేశు తెలిపారు. కాబట్టి పలువురు భక్తులు వసంత పంచమి కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, ఆలయ ఎ. వెంకటేశులు కోరారు.




## స్వయం సహాయక సంఘాలకు రూ.5.60 కోట్ల ఆసరా నిధులు

- ఎన్నికల హామీలు వంద శాతం అమలు చేసిన ఘనత జగన్ కే దక్కుతుంది
- చంద్రబాబు ఇచ్చే తప్పుడు హామీలను నమ్మి మోసపోకండి
- మళ్ళీ సీఎంగా జగన్‌ను చేసుకుందాం మంత్రి పెద్దిరెడ్డి రామంచద్రారెడ్డి



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆసరా నాలుగో విడత రుణమాఫీ చేసిన రూ.5.60 కోట్ల ఆసరా నిధులు చెక్కును రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వయం సహాయక సంఘాలకు శుక్రవారం ప్రధానం చేశారు. రొంపిచెర్ల బాలుర ఉన్నత పాఠశాలలో ఆసరా సంబ రాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లా డుతూ మండలంలో ఆసరా పథకంలో 583 స్వయం సహాయక సంఘాలలోని 5056 మంది సభ్యులకు రూ.5.60 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 100శాతం అమలు చేసిన ఘనత సీఎం జగన్ దేనని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని అన్నారు. 2014 వ సంవత్సరం ఎన్నికల సమయంలో 600 హామీలు, 100 పేజీల మేనిఫెస్టో విడుదల చేసి అధికారంలోకి వచ్చాక ప్రజలను, మహిళలను మోసం చేశారని అన్నారు. అనంతరం చెంచమరెడ్డిగారిపల్లికి చెందిన లక్ష్మమ్మకు రూ.20వేలు, బండకింద పల్లెకు చెందిన ఫహీదా బేగం కు రూ.45 వేలు, సయ్యద్ రబ్బానీకి రూ.50 వేలు, ముత్యాలమ్మ గుడి వీధికి చెందిన దిల్షాద్ కు రూ. 26 వేలు, పెద్దమల్లెలకు చెందిన విక్రమ్‌కు రూ. 28వేలు సీఎం సహాయ నిధి చెక్కులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్ముగం, డీఆర్డీఏ పీడీ తులసి, ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు హరినాథ రెడ్డి, మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ ఇబ్రహీం ఖాన్, వైస్ ఎంపీపీ లు విజయ శేఖర్, నూలు రెడ్డెప్ప, ఎంపీడీవో రాజేంద్ర, తహసీల్దార్ షేక్ మొహిద్దీన్, ఏపీఎం బ్రహ్మానందరెడ్డి ఎంపీటీసీలు సిరాజున్నీసా, లక్ష్మీ కమలాకర్ రెడ్డి, రమణమ్మ, సర్పంచ్‌లు నాగిరెడ్డి, సుధారాణి, జీవలత, అన్వర్ బాషా, సీసీలు రమణారెడ్డి, వెంకట నారాయణ రావు, వైఎస్సార్సీపీ నాయకులు సలీం బాషా, సూర్యనారాయణ రెడ్డి, కోటా వెంకటరమణ, కమలాకర్ రెడ్డి, శ్రీనాథనాయుడు, హరికృష్ణా రెడ్డి, యుగంధర్ రెడ్డి, బాలాజీ, యర్రం రెడ్డి, రామనారాయణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మదనమోహన్ రెడ్డి, లక్ష్మయ్య, చిన్ననాగరాజ, మీనాక్షి, సంఘమిత్రలు తదితరులు పాల్గొన్నారు.





# ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న సీఎం జగన్

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ...చౌడేపల్లిలో ఘనంగా వైఎస్ఆర్ ఆసరా పండుగ సంబరాలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఎస్‌హెచ్‌జి మహిళలు 2019 సాధారణ ఎన్నికల నాటికి వారి సంఘాల్లో గల రుణాలను నాలుగు విడతలలో తిరిగి చెల్లిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామిని నిలబెట్టుకుంటున్నారని రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనులు శాఖ మంత్రి డాక్టర్. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలో 4 వ విడత వైఎస్ఆర్ ఆసరా లబ్ధి మెగా చెక్కులను మంత్రితో పాటు జెడ్ పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఎస్ షణ్మోహన్ లబ్ధిదారులకు అంధించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం ఎన్నికల ముందు స్వయం సహాయక సంఘాల్లో గల మహిళల రుణాలను 4 విడతలలో తిరిగి చెల్లించడం జరుగుతుందని ముఖ్యమంత్రి ఇచ్చిన మాటకు కట్టుబడి వైఎస్ఆర్ ఆసరా పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. గతంలో మూడు విడతలలో ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందని, నాలుగవ విడత ఆర్థిక సహాయం మహిళలకు అందించడం జరుగుతున్నదని తెలిపారు.4 వ విడత వై ఎస్ ఆర్ ఆసరా కింద చౌడేపల్లి మండల పరిధిలోని 808 సంఘాలకు చెందిన 6,293 మంది మహిళలకు రూ.6,కోట్ల,35 లక్షల,69 వేలు అందించటం జరుగుతుందన్నారు. ఎస్ హెచ్ జిలు నిర్వీర్యం కాకుండా మహిళలను అప్పుల ఊబి నుండి కాపాడేలా, మహిళల ఆర్థిక అభివృద్ధికి అనేక పథకాలను ముఖ్యమంత్రి రూపొందించడం జరిగిందన్నారు. పేదరికాన్ని ప్రామాణికంగా తీసుకొని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, ఇందులో భాగంగా వైఎస్ఆర్ పెన్షన్, జగనన్న అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, చేయూత, జగనన్న తోడు, పేదలందరికీ ఇల్లు వంటి పథకాలను అవినీతికి తావులేకుండా అర్హులకు అందిస్తారన్నారు. రైతు సంక్షేమంలో భాగంగా నాణ్యమైన 9 గంటల ఉచిత విద్యుత్‌ను పగటిపూట అందిస్తారన్నారు. అర్హత కలిగి సంక్షేమ పథకాల ఫలాలు అందనివారిని గుర్తించి వారికి ప్రతి 6 నెలలకు ఒక సారి ద్వైవార్షిక లబ్ధి కింద ఆర్థిక సహాయం అందిస్తారన్నారు. సీఎం ఎన్నికల మాన్యుఫెస్టోను ఖురాన్, బైబిలు, భగవద్గీతగా భావించి ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తున్నారన్నారు. పుంగనూరులో రిలయన్స్, అమూల్, హిందుస్థాన్, వంటి సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం చేసుకొని మహిళా సంఘాలలోని సభ్యుల వ్యాపార నిమిత్తం తక్కువ ధరకు వస్తువులను ఇప్పించారన్నారు. జడ్పీ ఛైర్మన్ మాట్లాడుతూ అక్కచెల్లెమ్మల అప్పులను తీరుస్తానని ప్రజాసంకల్ప పాదయాత్రలో సీఎం మాట ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం వైఎస్ఆర్ ఆసరాను 4 విడతలుగా అమలు చేసి 2019 ఎన్నికల నాటికి గల స్వయం సహాయక సంఘాల మహిళల రుణాలను పూర్తిగా తిరిగి చెల్లించారన్నారు. విద్యావిధానంలో మార్పులు తీసుకుని వస్తూ నాడు - నేడు ద్వారా పాఠశాలల రూపు రేఖలను మారుస్తూ ఆంగ్లమాధ్యమంలో విద్యా భోధన అందిస్తున్నారని, కార్పొరేట్ విద్యార్థులతో పోటీ పడేవిధంగా బైజూస్ కంటెంట్ తో గల ట్యాబ్‌లను 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా అందించి సాంకేతిక విద్యను అందిస్తారన్నారు. పుంగనూరు నియోజకవర్గంలోని ప్రతి పట్టణం, గ్రామంలో సిసి రోడ్డులు, సచివాలయ భవనాలు, ఆర్‌బికెలు, వెల్‌నెస్ సెంటర్లు, తాగునీరు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి మంత్రి పెద్దిరెడ్డి చాలా కృషి చేశారని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు రూపొందించిన పథకాలలో వైఎస్ఆర్ ఆసరా చాలా ముఖ్యమైనదని, స్వయం సహాయక సంఘాల మహిళల అభ్యున్నతికి ఈ ఆర్థిక సహాయం ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా విజయవంతంగా వై ఎస్ ఆర్ ఆసరా ద్వారా ఆర్థిక సహాయాన్ని ఎస్ హెచ్ జి మహిళలకు అందించారని ఈ ఆర్థిక లబ్ధిని ఎస్ హెచ్ జి సభ్యులు సద్వినియోగం చేసుకొని వారి కుటుంబాన్ని ఆర్థికంగా పరిపుష్టం చేసుకోవాలని సూచించారు. చౌడేపల్లిలో సిఎంఆర్‌ఎఫ్ కింద చౌడేపల్లికి చెందిన మాధవి కి రూ.6 లక్షలు, తిరుమనపల్లి కి చెందిన గోవిందు రెడ్డి కి రూ.70 వేలు, లడ్డిగంకు చెందిన ప్రదీప్ కుమార్ కు రూ.6 లక్షలు, దుర్గా సముద్రంకు చెందిన ఎస్. ముబీన కు రూ.18 వేలు, కొండమర్రి కి చెందిన ఆనంద్‌కుమార్‌కు రూ.1.80 లక్షల చెక్కులను మంత్రి, అతిథుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో మెప్మా స్టేట్ ఎండి విజయ లక్ష్మి,డి ఆర్‌డిఎ, మెప్మా పిడిలు తులసి, రాధమ్మ, జడ్పీ సిఈఓ ప్రభాకర రెడ్డి, పలమనేరు ఆర్‌డిఓ మనోజ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర జానపద కళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ కొండవీటి నాగ భూషణం, పికేయం ఉడా ఛైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, మునిసిపల్ ఛైర్మన్ ఆలీమ్ భాషా, పుంగనూరు, చౌడేపల్లి ఎంపిపిలు భాస్కర్‌రెడ్డి, గాజుల రామ్మూర్తి, పుంగనూరు మునిసిపల్ కమీషనర్ నరసింహ ప్రసాద్,పుంగనూరు, చౌడేపల్లి తహసీల్దార్లు సుబ్రమణ్యం రెడ్డి,మాధవి, ఎంపీడీఓ లు వెంకటముని రెడ్డి, వెంకటేష్, వై.కా.పా మండలాధ్యక్షులు కూరపర్తి అంజిబాబు, చౌడేపల్లి జడ్పీటీసీ దామోదర రాజు,బోయకొండ గంగమ్మపాలక మండలి ఛైర్మన్ నాగరాజు రెడ్డి, టిటిడి మాజీ పాలక మండలి సభ్యులు పోకల అశోక్ కుమార్, పెద్ద ఎత్తున మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యమా... రాచరికమా...?

## - లింగేశ్వర నగర్ పర్యటనలో “పులివర్తి నాని” ఆరోపణలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరిలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని రాచరిక పాలన నడుస్తోందని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆరోపించారు. కబ్జాలు, దోపిడీలు, దౌర్జన్యాలు, గంజాయి విక్రయాలతో ప్రజాస్వామ్యం అపహాస్యపాలైందని మండి పడ్డారు. శుక్రవారం “మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని” బాబూ ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ ‘కార్యక్రమంలో భాగంగా తిరుపతి రూరల్ మండలం, లింగేశ్వర నగర్ పంచాయితీ పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. లింగేశ్వర నగర్ లో కాలువలు, రోడ్లు, వీధిలైట్లు సమస్యలను స్థానికులు పులివర్తి నాని దృష్టికి తీసుకువచ్చారు. అన్ని సమస్యలను ఆయన పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.

**ఎప్పుడూ పదవులు, సంపద పైనే దృష్టా ...?**

ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, తుడా ఛైర్మన్, టీటీడీ ఎక్స్ అఫిషియో మెంబర్ గా 4 పదవులు ఉన్న చెవిరెడ్డి కుటుంబానికి పదవులపైన ఉండే దృష్టి నియోజకవర్గ అభివృద్ధి పై లేదని పులివర్తి నాని మండిపడ్డారు. 4 పదవులతో 5వేల కోట్లు వెనకేసుకున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి మళ్లీ పదవులు కోసం ఒంగోలుకు పయణమయ్యారని ఆరోపించారు. ఇసుక అక్రమ రవాణా, ఎర్రచందనం స్మగ్లింగ్, మఠం, ప్రభుత్వ భూములు కబ్జాలు తప్ప మరే ఇతర ధ్యాస ఆయనకు లేదని స్పష్టం చేశారు. వైసీపీలో పార్టీ కోసం జెండా మోసే నాయకులకు గుర్తింపు లేకుండా చేస్తున్నారని పేర్కొన్నారు.



బడుగు బలహీన వర్గాలను గాలికి వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో దొంగ ఓట్లుతో గద్దెనెక్కిన ఆయన ఈసారి కూడా అదే దొంగ ఓట్లును నమ్ముకుని గెలుపొందేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. అందుకే గత 8 నెలలుగా దొంగఓట్లుపై పోరాటం చేస్తున్నామన్నారు.



**నమ్మకంతో ఓట్లు వేసిన ప్రజలకు తాయిలాలేనా ...?**

రెండు సార్లు నమ్మకంతో ఓట్లు వేసిన నియోజకవర్గ ప్రజలకు తాయిలాలు తప్ప అభివృద్ధిని మాత్రం విస్మరించారని ఆరోపించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్‌లు కావాలని తాయిలాలు కాదన్నారు. గతంలో వర్షాలకు కొట్టుకు పోయిన బ్రిడ్జిలు, కల్వర్టులు నిర్మించడం, గుంతలు లేని రోడ్లు వేయడం, దళిత గిరిజన వాడల్లో స్మశాన వాటికలు నిర్మించడం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చాలా ఉన్నాయని గుర్తు చేశారు. ఈసారి ఎన్నికల్లో ఖచ్చితంగా ప్రజలు బుద్ధి చెబుతారని పులివర్తి నాని స్పష్టం చేశారు.



## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** పి విరామ సమయంలో శ్రీ పరిమారమఠం ఉడిపి పీఠాధిపతి శ్రీ శ్రీ విద్యాధీశ తీర్థ స్వామీజీ, ఏపీ సమాచార శాఖ మంత్రి చల్లబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ., ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ ఐలాపురం రాజా, తెలంగాణ హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ సూరేపల్లి నంద., ఏపీ మంత్రి అంబటి రాంబాబు., ఎమ్మెల్సీ రఘు రాజు, ప్రభుత్వ విప్ విక్రాంత్‌లు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.



## బోయకొండ గంగమ్మను దర్శించుకున్న కర్ణాటక మంత్రి పిఎ



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మను కర్ణాటక రాష్ట్రట్రాన్స్ పోర్ట్ దేవాదాయ శాఖ మంత్రి వర్యులు రామలింగారెడ్డి వ్యక్తిగత కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ నాగ రాజ రెడ్డి, ఈఓ చంద్రమౌళి దగ్గరుం డి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్య క్రమంలో పుంగనూరు యం.పి.పి భాస్కర్‌రెడ్డి, పుంగనూరు సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. సదరు మంత్రి వ్యక్తిగత కార్యదర్శిని కొండ క్రింద గెస్ట్ హౌస్ నిర్మాణము చేయుటగురించి చర్చించగా ఆయన సానుకూలముగా స్పందించినట్లు తెలిపారు.

## పల్లెకు పోదాం



ప్రజల సమస్యల వింటున్న బిజెపి నాయకులు

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండల పరిధిలో సీఎం కండిగ గ్రామంలో బిజెపి నాయకుల ద్వారా పల్లె పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా మాజీ ఎంపీ దుర్గా రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గా రామకృష్ణ మాట్లాడుతూ గ్రామ ప్రజలతో మమేకమై బిజెపి పార్టీ చేస్తున్న పథకాల గురించి వివరించి పార్టీలో కొత్త సభ్యత్వాన్ని నమోదు చేయించి, గ్రామ సమస్యలను పరిష్కరించే దిశగా కార్యచరణ చేపడుతున్నట్లు ఆమె ప్రజలకు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని గెలిపిస్తే పేద ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని, ప్రజల కష్టాలను గుర్తుచేసుకొని అభివృద్ధి బాటలు నడిపే ఏకైక పార్టీ బిజెపి అని కొనియాడారు. ప్రధానమంత్రి మోడీ మరొకసారి గెలిపించాలని ఆమె ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ దుర్గా రామకృష్ణ, జిల్లా మహిళా మోర్చా పదాధికారులు కేసి బాబు, జిల్లా అసెంబ్లీ కన్వీనర్ మోహన్ నాయుడు, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు దేవరాజన్, మండల అధ్యక్షుడు ధనుం జయ నాయుడు, జన్ సెక్రటరీ నిత్యానంద, లై మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు ప్రభాకర్ నాయుడు ,మహిళా మోర్చా కన్వీనర్ మనస్వి, మహిళా అధ్యక్షురాలు రమ, ఉపాధ్యక్షురాలు విజయ కుమారి, బిజెపి పార్టీ నాయకులు మురళి, వినాయక, మొదలైన కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు దేవరాజ్ తెలిపారు.

## మెగా జాబ్ మేళా : జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ఈనెల 15న చిత్తూరు నగరంలో జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు తెలిపారు. ఈనెల 15న చిత్తూరు లోని విజ్ఞాన సుధా డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నారని, పలు కంపెనీలకు సంబంధించి ఆరు వేల పోస్టుల భర్తీకి సంబంధించి ఈ కార్యక్రమం నిర్వహించనున్నారని క్షేత్రస్థాయిలో వాలంటీర్ల నుంచి అవగాహన కలిగేలా చేయాలని తద్వారా పలువురికి ఉద్యోగ అవకాశాలు వచ్చే వీలు ఉంటుందని అన్నారు.



# నులిపురుగులు నివారణకు చర్యలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నులిపురుగుల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్ర శేఖరన్ అన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎస్వీ వైద్య కళాశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎస్వి వైద్య కళాశాల వైద్య విద్యార్థులకు పారామెడికల్ విద్యార్థులకు నులిపురుగుల నివారణకు ఆల్బండజోల్ మాత్రలను19 వయస్సు లోపల ఉన్న విద్యార్థులందరితో మింగించారు. పిల్లలు, బాలల కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం, రక్తహీనత వల్ల నీరసంగా ఉంటారు. శారీరక మానసిక ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారు. అందువల్ల జాతీయ ఆరోగ్య మిషన్, ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ కలిసి ఫిబ్రవరి 9న ఈ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా పిల్లల చేత మాత్రలు మింగించడం జరుగుతుందన్నారు.

అందువల్ల విద్యార్థులు, చిన్న చిన్న ఆరోగ్య లోపాలకు గురి కాకుండా, సంపూర్ణ ఆరోగ్యం వంతులుగా ఉండొచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సామాజిక వైద్య విద్య విభాగ అధిపతి డాక్టర్ సునీత పర్యవేక్షణలోఆరోగ్య విస్తీర్ణ అధికారి, సోషల్ సైన్స్ అధికారి, మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులకు, పారామెడికల్ విద్యార్థులకు మాత్రలు అక్కడికక్కడే మింగించి ఆరోగ్య సూత్రాలు గురించి వాళ్ళకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల ఆరోగ్య విస్తీర్ణ అధికారి బాలసుబ్రమణ్యం, మెడికో సోషల్ వర్కర్ అహల్యాబాయ్, ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.

# ఇంటింటికీ సన్న బియ్యం అన్నాడు మోసం చేశాడు

**శ్రీకాళహస్తి రూరల్ మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండలం, మద్దిలేడు పంచాయతీలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నియోజకవర్గ జన సేన పార్టీ ఇన్చార్జి వినుత కోటా నిర్వహించారు. పులవర్షంతో, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు, పంచాయతీలో ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను ప్రజలకు వివరించడం జరిగింది. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవశ్యకతను వివరించడం జరిగింది., ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి చేస్తున్న అవినీతి,అక్రమాలను , దోపిడీలను వివరించడం జరిగింది. రానున్న ఎన్నికల్లో జనసేన ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది. ఇంటింటికీ సన్న బియ్యం ఇస్తానని జగన్ మాట ఇచ్చి మోసం చేశాడు అని మహిళలు వాపోయారు, సి. సి. రోడ్లు లేవు, డ్రైనేజ్ కాలువలు లేవు, స్ట్రీట్ లైట్లు లేవని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్య



క్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, ఉపాధ్యక్షుడు కావలి శివకుమార్, నాయకులు చంద్ర, లోకేష్, నితీష్, వినోద్, రవి కుమార్ రెడ్డి, జ్యోతి రామ్, లక్ష్మి, రాజ్య లక్ష్మి, కవిత, శారద, పేట చిరంజీవి ,హేమంత్ గౌడ్ , రాజేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరుగుళం గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**సత్యవేడు,మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు మండలం ఇరుగుళం గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ జరిగింది. శుక్రవారం గ్రామ సర్పంచ్ శేఖర్ అధ్యక్షతన వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.సుశీల్ కుమార్ రెడ్డి శాస్రోత్తంగా పూజలు జరిపి కొబ్బరికాయ కొట్టి సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మండలంలోని పలు గ్రామాల్లో సిమెంట్ రోడ్లను నిర్మించామన్నారు.కేవలం మండల ప్రజలతో నిధుల గాక గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా మంజూరైన నిధులతో కూడా పలుచోట్ల సిమెంట్ రోడ్లను నిర్మించినట్టు ఆయన చెప్పారు.ఇందులో భాగంగానే మండల పరిషత్తు నిధులు తొమ్మిది లక్ష రూపాయల వ్యయంతో ఇరుగుళం స్టేట్ బ్యాంకు వీధిలో సిమెంట్ రోడ్డును నేర్పిస్తున్నామన్నారు.దాదాపు 225 మీటర్ల పాటు సిమెంట్ రోడ్డు వేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా యువత ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి,సచివాలయ కన్వీనర్లు కరుణాకర్ రెడ్డి,సురేంద్ర రెడ్డి, గ్రామస్తులు చంద్రశేఖర్ రెడ్డి,రఘునాథ రెడ్డి,సుధీర్ రెడ్డి,బాబు రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,జయచంద్ర రెడ్డి,పంచాయతీ రాజ్ ఇన్చార్జి ఏఈ దేవిప్రసాద్,సచివాలయ ఇంజనీర్ సురేష్, పంచాయతీ సెక్రటరీ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎస్పీ జాషువా

చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్: చిత్తూరు జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జాషువా శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్‌ను క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ కి శుభాకాంక్షలు తెలిపారు.



## భద్రతే మన జీవితానికి నేస్తం

**గుడిపాల, మేజర్‌న్యూస్:** స్థానిక సీఎన్ఆర్ కళాశాలలో జాతీయ భద్రత వారోత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిఎన్ఆర్ కాలేజ్ వ్యవస్థాపకులు లోకేష్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35వ రోడ్డు భద్రత ప్రచార సమావేశంలో చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ షాంశెల్ హెక్ మాట్లాడుతూ భద్రతే మన జీవితానికి నేస్తమన్నారు. సాంకేతియుగ వారసులమైన మనకు ప్రయాణం ఒక తప్పనిసరి అవసరమన్నారు. వాహనదారులందరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ వివేచనతో వాహనాలను వినియోగించడం మన కర్తవ్యం అన్నారు. రోడ్డును దాటేటప్పుడు జిబ్రా క్రాసింగ్ ప్రదేశంలోనే రోడ్డును దాటాలన్నారు. ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్చంద్ర చాటే మాట్లాడుతూ జీవితంలో ప్రాణం ఎంతో విలువైనది అన్నారు. వాహనదారులందరూ హెల్మెట్, సీట్ బెల్ట్ లేకుండా, మితిమీరిన వేగంతో నిర్లక్ష్యంతో అవగాహన రాహిత్యంతో వాహనాలు నడపకూడదన్నారు. లైసెన్స్ లేకుండా, తగిన వయస్సు లేకుండా, చరవానిలో మాట్లాడుతూ వాహనాలు నడపకూడదన్నారు .ముత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపకూడదన్నారు. డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్ ఎర్ర సత్యనాగేశ్వరరావు మాట్లాడుతూ భద్రతా లక్ష్యాలు భవిష్యత్తును నిర్మిస్తాయన్నారు. తదనంతరం రోడ్డు భద్రత విద్య గురించి విద్యార్థులకు క్విజ్పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతుల అందించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ బోలేందర్ సింగ్, కళాశాల వ్యవస్థాపకులు లోకేష్, ప్రిన్సిపల్ రామచంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి అర్జున్ ,అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న అధ్యాపకులు

# శ్రీకాళహస్తి బలిజ సంఘం కమిటీ ఏర్పాటు



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి కైకాలసత్రంలో శ్రీకాళహస్తి బలిజ సంక్షేమ సంఘం కమిటీని, ఏర్పాటు చేయడం జరిగింది, ఈ బలిజ సంక్షేమ సంఘం కమిటీకి ఎన్నికల అధికారిగా పోలస్వామి స్వర్ణమూర్తి బాధ్యత వహించి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ బలిజ సంక్షేమ సంఘం కమిటీ గౌరవాధ్యక్షులుగా.. గాజుల సత్యనారాయణ, అధ్యక్షులుగా ఉప్పు కృష్ణయ్య, కార్యనిర్వాహక అధ్యక్షులుగా పూల కృష్ణమూర్తిను, ఉపాధ్యక్షులుగా నారాయణ, చిట్టి వేలు జై గోపాల్, సొట్ట సుకుమార్ ,బుగ్గ ప్రసాద్, కొట్టే నరేష్ ,బుల్లెట్ జయశ్యామ్, లను , ప్రధాన కార్యదర్శిగా కంఠ ఉదయ్ ని, కార్యదర్శులుగా నాగమల్లి రాజశేఖర్, మొగరాల గణేష్ వజ్రం కిషోర్, మద్దెల లీలా కుమార్, పోలస్వామి కార్తికేయన్, లను ప్రచార కార్యదర్శులుగా. కోలా వెంకటేశ్వరరావు, సిద్ధులుగారి మురళి, పూడి రవికుమార్ లను, సహాయ కార్యదర్శులుగా.. కిట్టు (జయకృష్ణ) ,జివి అమర్నాథ్, శెట్టిపల్లి శివకుమార్ విజయా,లను ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి దేవస్థానం పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొని బలిజసంక్షేమసంఘం కమిటీలో నియమించబడ్డ నాయకులకు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అన్ని పార్టీల వ్యక్తులతో బలిజసంక్షేమసంఘం కమిటీ ఏర్పాటు చేసినందుకు, ఎన్నికల అధికారి పోలస్వామి స్వర్ణమూర్తికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు, అనంతరం బలిజ సంక్షేమసంఘం కమిటీ నాయకులు, సభ్యులు, మరియు పట్టణంలోని బలిజ సోదరులు వంగవీటి మోహన్ రంగ గారి విగ్రహం వద్దకు వెళ్లి ఆయనకు నివాళులు అర్పించారు ,అనంతరం బలిజ సంక్షేమసంఘం కమిటీ భవన నిర్మాణానికి ఏర్పాటుచేసిన స్థలాన్ని పరిశీలించి, ఈనెల 12వ తేదీన బలిజ సంక్షేమ సంఘం కమిటీ భవన నిర్మాణానికి భూమి పూజ చేయడానికి కార్యాచరణ చేపట్టారు.

## విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండోజోల్ మందు బిళ్ళల పంపిణీ



**శాంతిపురం మేజర్ న్యూస్...**జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భంగా రాళ్ళబుదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండోజోల్ మందు బిళ్ళలను నులిపురుగులు నివారణ కోసం పంపిణీ చేసి విద్యార్థులచే వేయించారు.ఈ సందర్భంగా వైద్యాదికారిని డాక్టర్ ఉషారాణి మాట్లాడతూ పిల్లలందరూ తప్పకుండా ఆల్బెండోజోల్ మందు బిళ్ళలు వేసుకోవాలన్నారు, దీనివల్ల మన శరీర ంలో రక్తహీనతతో పాటు ఇతరవ్యాదులు రాకుండా ఉంటుం ద న్నారు, పిల్లలు ఆరోగ్యంగా ఉండడానికి మంచి అలవాటులను నేర్చుకోవాలని అందులో ముఖ్యంగా పిల్లలందరూ తప్పకుండా చేతులను శుభ్రంగా కడుక్కోవాలి అన్నారు.రాళ్ళబుదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రాథమిక పాఠశాల, జి ల్లా పరిషత్ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ , అంగ న్వాడి కేంద్రాలలోని విద్యార్థిని విద్యార్థులు ఆల్బెండోజోల్ మా త్రలు అందజ ేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉషారాణి, ఎంపి ఏహ్ఈఓ వెంకటరమణ,పిహెచ్ఎన్ జ్యోతెమ్మ, ఎఎన్ఎమ్ హైమావతి, ఉపాధ్యాయ బృందం ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ఏ పి సి సి రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలమ్మ బహిరంగ సభను విజయవంతం చేయండి.

### ఎపి సీసీ డేలే గే పాటూరు పరదేశి



**ఐరాల, మేజర్ న్యూస్:** ఈనెల 11 వతేది ఉదయం నగరి పట్టణం లో జరిగే షర్మిలమ్మ బహిర ంగ సభను విజ యవంతం చే యాలని ఏపీసీసీ డెలిగే పరదేశి కోరారు. తేది ఉదయం 11 గంటలకు రేణిగుంట విమానాశ్రయం నుండి ర్యాలీగా వెళ్లి భోజనం అనంతరం నగిరి పట్టణంలో బహిరంగ సభ జరుగును చిత్తూరు పార్లమెంట్ లోని ఉన్న ఏడ అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ కమిటీ నేతలు నాయకులు నూతన ఎన్నికైన మండల అధ్యక్షులు అనుబంధ సంస్థ అయిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ యువజన, అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు బహిరంగ సభను విజయవంతం చేయవలసినదిగా పరదేశి విజ్ఞప్తి చేశారు.

## మహిళా వర్సిటీలో రచయితతో ముఖాముఖి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...**శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఆంగ్లశాఖ సాహితీ సమావేశం ఆధ్వర్యంలో "రచయితతో ముఖాముఖి"కార్యక్రమన్ని ప్రముఖ దళిత రచయిత్రి ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూపరాణితో ముఖముఖి శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ రచయిత రాసాని ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసి స్వరూపరాణి రచనలను పరిచయం చేస్తూ ఆమెని, తెలుగు దళిత సాహిత్యంలో మొట్టమొదటి దళిత రచయిత్రిగా అభివర్ణించారు. స్వరూపరాణి రచించిన "మంకెనపువ్వు" కవితా సంపుటి గురించి ప్రస్తావన జరిగింది. ఈ సందర్భంగా స్వరూపరాణి మాట్లాడుతూ, ప్రతి రచన వెనక రచయిత యొక్క అనుభూతి చాలా పాత్ర పోషిస్తుందని, తన రచనలన్నీ తను పొందిన అనుభూతి, తను చూసిన దళిత జీవితం నుండి వచ్చినవే అని పేర్కొన్నారు. సమకాలీన సాహిత్య ప్రపంచంలో కవితల ద్వారానే బహుజన జీవుల బ్రతుకు చిత్రాన్ని ఎక్కువగా ప్రతిఫలించవచ్చని స్వరూపరాణి అభిప్రాయపడ్డారు. ముఖాముఖిలో అన్ని శాఖల నుండి వచ్చిన అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## వన్నెకుల జైత్రయాత్ర సభను జయప్రదం చేయండి

### ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం శివం కళ్యాణ మండపంలో ఈనెల 11వ తేదీన నిర్వహించబోయే వన్నెకుల క్షత్రియుల జైత్రయాత్ర మహాసభను జయప్రదం చేయాలని రష్ అధినేత, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన వన్నెకుల జైత్రయాత్ర మహా సభ జరిగే శివం కళ్యాణ మండపాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం లో అత్యధిక జనాభా వన్నెరెడ్లే ఉన్నారని గుర్తు చేశారు. పల్లవ రాజు వంశానికి చెందిన వన్నె రెడ్లు ధైర్యానికి, సాహసానికి ప్రతీకలని చెప్పారు. అలాంటి వన్నె రెడ్లు ఒక్కతాటిపై చేరి ఐక్యతా, చైతన్యరాగం పాడాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. మహాసభకు మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ, ఎమ్మెల్సీ భరత్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో వడ్లతంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి, స్వామి రెడ్డి భరత్ రెడ్డి, మురళి రెడ్డి, రత్నం రెడ్డి, మధు రెడ్డి, దాము రెడ్డి, జగదీశ్ రెడ్డి,డాక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## సర్వైకల్ క్యాన్సర్ పై అవగాహన

**తిరుపతి మేజర్ న్యూస్** :శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్రం మరియు విభాగం మరియు టాటా ట్రస్ట్ ఆఫ్ క్యాన్సర్ ఫ్రీ ఇండియా వారి సంయుక్త ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్ పై మహిళలకి అవగాహన కార్యక్రమాన్ని డాక్టర్. కే. హైమావతి అసోసియేట్ ప్రొఫెసర్ ,కోఆర్డినేటర్, ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో నిర్వహించారు. కళాశాల విద్యార్థినిలు, అధ్యాపకులు పాల్గొన్నారు డాక్టర్ .లక్ష్మి సంధ్య మెడికల్ ఆంకాలజీ స్వీకార్ టాటా ట్రస్ట్ హాస్పిటల్ తిరుపతి రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు .ఆచార్య డి. భారతి ఉపకులాపతి శ్రీ పద్మావతిమహిళావిశ్వవిద్యాలయం ముఖ్య అతిథిగా వ్యవహరించారు .డాక్టర్ .పి .వి .హేమం త్ కుమార్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ స్వీకార్ టాటా ట్రస్ట్ క్యాన్సర్ హాస్పిటల్ గౌరవ అతిథిగా వ్యవహరించారు.డాక్టర్. పి .నీరజ హెడ్డించార్జ్ మహిళా అధ్యయన కేంద్రం మరియు విభాగం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఆచార్య .డి .భారతి మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్యల్లో సర్వైకల్ క్యాన్సర్ ఒకటి అని పేర్కొన్నారు ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఆరు మందిలో ఒకరు క్యాన్సర్ బారినపడి మృతి చెందుతున్నారు. 2050 సంవత్సరానికి క్యాన్సర్స్ బారిన పడే మృతుల సంఖ్య 77 శాతం పెరుగుతుందని తెలిపారు. సర్వైకల్ క్యాన్సర్ని తొలి దశలోని గుర్తించడం వలన దీనిని పూర్తిగా నయం చేయవచ్చని చెప్పారు.డాక్టర్ పి.వి .హేమంత్ కుమార్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాట్లాడుతూ జిల్లాలో ఎవరికైనా క్యాన్సర్ పై అవగాహన కలిగిస్తూ అసలు సర్వేకల్ క్యాన్సర్ అనేది ఉండకుండా అందరూ ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని ఆశయంతో పని చేస్తున్నట్లు తెలిపారు

## సర్వైకల్ క్యాన్సర్ పై అవగాహన

**తిరుపతి సిటీ మేజర్ న్యూస్ :**శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్రం మరియు విభాగం మరియు టాటా ట్రస్ట్ ఆఫ్ క్యాన్సర్ ఫ్రీ ఇండియా వారి సంయుక్త ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్ పై మహిళలకి అవగాహన కార్యక్రమాన్ని డాక్టర్. కే. హైమావతి అసోసియేట్ ప్రొఫెసర్ ,కోఆర్డినేటర్, ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో నిర్వహించారు. కళాశాల విద్యార్థినిలు, అధ్యాపకులు పాల్గొన్నారుడాక్టర్ .లక్ష్మి సంధ్య మెడికల్ ఆంకాలజీ స్వీకార్టాటా ట్రస్ట్ హాస్పిటల్ తిరుపతి రిసోర్స్ పర్సన్గా వ్యవహరించారు .ఆచార్య డి. భారతి ఉపకులాపతి శ్రీ పద్మావతిమహిళావిశ్వవిద్యాలయం ముఖ్య అతిథిగా వ్యవహరించారు .డాక్టర్ .పి .వి .హేమంత్ కు మార్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ స్వీకార్ టాటా ట్రస్ట్ క్యాన్సర్ హాస్పిటల్ గౌరవ అతిథిగా వ్యవహరించారు.డాక్టర్. పి .నీరజ హెడ్డించార్జ్ మహిళా అధ్యయన కేంద్రం మరియు విభాగం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆచార్య .డి .భారతి మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్యల్లో సర్వైకల్ క్యాన్సర్ ఒకటి అని పేర్కొన్నారు ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఆరు మందిలో ఒకరు క్యాన్సర్ బారినపడి మృతి చెందుతున్నారు. 2050 సంవత్సరానికి క్యాన్సర్స్ బారిన పడే మృతుల సంఖ్య 77 శాతం పెరుగుతుందని తెలిపారు. సర్వైకల్ క్యాన్సర్ని తొలి దశలోని గుర్తించడం వలన దీనిని పూర్తిగా నయం చేయవచ్చని చెప్పారు.డాక్టర్ పి.వి .హేమంత్ కుమార్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాట్లాడుతూ జిల్లాలో ఎవరికైనా క్యాన్సర్ పై అవగాహన కలిగిస్తూ అసలు సర్వేకల్ క్యాన్సర్ అనేది ఉండకుండా అందరూ ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని ఆశయంతో పని చేస్తున్నట్లు తెలిపారు స్క్రీనింగ్ పరీక్షలు కూడా చేస్తామని చెప్పారు.తర్వాత లక్ష్మీ సంధ్య మాట్లాడుతూ సర్వేకల్ క్యాన్సర్ రావడానికి గల కారణాలు తెలియజేశారు ఇది వంశపారంపర్యం మరియు వాతావరణ ప్రభావం ఇందులో భాగంగా పొగ త్రాగడం, మద్యం సేవించడం, అధిక బరువు వంటి కారణాలు సర్వైకల్ క్యాన్సర్ కి దారితీస్తాయని చెప్పారు మొదటి దశలో సర్జరీ ద్వారా సర్వైకల్ క్యాన్సర్ని నివారిస్తారు. రెండవ దశలో, మూడవ దశలో మరియు నాలుగో దశలో బ్రాకీ తెరపి, కీమో తెరపి, రేడియేషన్ ఇవ్వడం జరుగుతుంది.జీవనశైలిలో మార్పులను తీసుకు రావడం ద్వారా క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చు మంచి ఆహార అలవాట్లు వ్యాయామం ,తగినంత నిద్ర ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## చౌడేపల్లి యం.పి.డి.ఓగా డాక్టర్.వెంకటేశు



**చౌడేపల్లి, మేజర్న్యూస్:** మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా డాక్టర్ వెంకటేశు భాధ్యతలు చేపట్టారు. సార్వత్రికల ఎన్నికల నేపత్యంలో ఎలక్షన్ కమీషన్ ప్రస్తుత పనిచేస్తున్నటువంటి ప్రాం తం నుండి తాత్కాలిక బదిలీ నేపత్యంలో కడప జిల్లా,పులివెందల నుండి బదిలీ పై డాక్టర్.వెంకటేశు ఇక్కడికి వచ్చారు.